# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి: 01 | సంచిక: 314 | హైదరాబాద్ | బుధవారం | 30-04-2025 | పేజీలు: 08 | వెల 4/-


## తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..
- బీఆర్ఎస్ సభను చూసి భయపడుతున్నారు: మాజీమంత్రి జగదీష్ రెడ్డి



2



## ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్..

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో సమ్మె సైరన్

మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె

సమ్మె సంబంధించిన పోస్టర్‌ను

ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరణ.

హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర కాంగ్రెస్ స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు (JAC) నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది జేఏసీ. ఇప్పటికైన అయిన ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కావతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ

మిగతా 2వ పేజీలో

## మేము ఇచ్చిన స్వేచ్ఛతోనే బీఆర్ఎస్ సభ జరిగింది..

కేసీఆర్ పై మండిపడిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..

కేసీఆర్ పదేళ్లలో చేయలేని రుణమాఫీని సీఎం రేవంత్ ఏడాదిలోనే చేశారు..

కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి..

ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉండాలి: జగ్గారెడ్డి




2

## పక్కా ప్లాన్ ప్రకారమే ఉగ్రదాడి

ముందుగా ఎగ్జిట్ గేట్ వద్ద కాల్పులు, ఎంట్రీ గేట్ వద్దకు టూరిస్టుల పరుగులు..

ఎంట్రీ గేట్ వద్ద ఉన్న ఉగ్రవాదుల కాల్పులు..



2

## మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ సమీక్ష

పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశం

మే 10న ప్రారంభం కానున్న పోటీలు



2

## కేసీఆర్ దుఃఖం దేనికి?

అధికారం పోయిందనా లేక అవినీతి బయటపడుతోందనా?:

చట్టం పేద ప్రజలకు చుట్టంలా ఉండాలి

అందుకే భూభారతి చట్టం తీసుకొచ్చాం

మాజీ సీఎం కేసీర్ పై పొంగులేటి ఫైర్



2

## పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోంది..

పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు



2

## నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం..

రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం

ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్ ని అరెస్ట్ చేసిన హెచ్ న్యూ విభాగం

కోటి 40 లక్షల విలువైన డ్రగ్స్ గంజాయి స్వాధీనం




2

## చంపే హక్కు ఎవరిచ్చారు..?

ఆపరేషన్ కగార్ తో దేశ పౌరులను పిట్టల్ని కాల్చి నట్టుగా కాల్చి చంపుతున్నారు

కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలు మార్చుకోవాలి

సాయుధ పోరాట కాలంలో కూడా ఇంత దాష్టీకం జరగలేదు..



హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):

ఆపరేషన్ కగార్ పేరుతో కర్రె గుట్టల్లో భద్రతా బలగాలు మావోలను జల్లెడ పడుతూ ఏరివేస్తున్నాయి. ఈ నేపథ్యంలో శాంతి చర్చల కమిటీ ఆపరేషన్ కగార్ ను ఆపాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పౌరుల ప్రాణాలు తీస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంభశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. " ఆపరేషన్ కగార్ తో దేశ పౌరులను పిట్టల్ని కాల్చి నట్టుగా కాల్చి చంపుతున్నారు.. కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాలు మార్చుకోవాలి.. సాయుధ పోరాట కాలంలో కూడా ఇంత దాష్టీకం జరగలేదు..
ఫాసిస్ట్ పన్నాగంతో మోడీ, షా లు ముందుకు వెళ్తున్నారు.. ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, కేంద్ర బలగాలు కలిసి ఆపరేషన్ చేస్తున్నారు.. దోపిడీలు చేస్తున్నారా, అవినీతి చేస్తున్నారా..? అడవుల్లో ఉన్న వనరులను దోచుకుంటున్నారా? కార్పొరేట్ శక్తులకు ఎదురు నిలవడం నేరం అవుతుందా..? ఏం తప్పు చేశారని వరవరరావు, సాయిబాబా

మిగతా 2వ పేజీలో

# తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్

- **కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడిన మాజీమంత్రి జగదీష్ రెడ్డి..**
- **బీఆర్ఎస్ సభను చూసి భయపడుతున్నారు: మాజీమంత్రి జగదీష్ రెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభపై ప్రజల్లో చర్చ జరుగుతోంది అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు. ఇక, సభకు వచ్చిన తెలంగాణ ప్రజలకు ధన్యవాదాలు.. బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పేరు కేసీఆర్ చెప్పలేదని సీఎం బాధపడుతున్నారు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ ని కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు గుర్తు పెట్టుకోవడం లేదని సెటైర్లు.. ఇక, తెలంగాణను ఆంధ్రాలో కలిపింది కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పేరు ఎత్తితే వాళ్ళను నక్సలైట్ల పేరుతో కాంగ్రెస్ కాల్చి చంపింది అని గుర్తు చేశారు. చంద్రబాబు చేతిలో నడ్డి విరిగిన కాంగ్రెస్ 2004లో టీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుంది.. యూపీఏ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును టీఆర్ఎస్ పెట్టించింది.. కేసీఆర్ తిడుతున్న వాళ్ళు నాడు సమైక్యాంధ్ర తొత్తుల కింద ఉన్నారు అని జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు.

అయితే, తెలంగాణకు ఎప్పటికి కాంగ్రెస్ పార్టీనే విలన్ అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు విలన్ గానే తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది.. 16 నెలల్లో సమైక్య రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు వచ్చాయని ఆరోపించారు. ఒక్క ఏడాదిలోనే గురుకుల పాఠశాలల్లో 90 మంది విద్యార్థులు చనిపోయారు అని చెప్పుకొచ్చారు. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉత్తర కుమార ప్రగల్భాలు ఆపాలని సూచించారు. ఈ రోజు వరకు ఎంత ధాన్యం కొన్నారో ఉత్తమ్ కుమార్ లెక్క చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఎన్ని వడ్లు కొన్నారు?.. ఎంత బోనస్ ఇచ్చారో చెప్పాలన్నారు. చెప్పకపోతే మీరు రండలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మీద ఎందుకు ఏడుస్తున్నారు.. కేసీఆర్ మీకు సంవత్సరం పైనే సమయం ఇచ్చారని జగదీష్ రెడ్డి తెలిపారు.

ఇక, NDSA ఇచ్చిన రిపోర్ట్ నిజమని నిరూపించు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీమంత్రి జగదీష్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తే ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారోనని మీరు, ప్రజలు ఎదురు చూశారు.. అసెంబ్లీలో పిల్లల్ని ఏం పీకలేకపోతున్నారు.. అవతలి టీమ్ బలహీనంగా ఉందని పిల్లల్ని అసెంబ్లీకి పంపుతున్నారు.. కేసీఆర్ ఏ టైంకి, ఎట్లా రావాలో అసెంబ్లీకి వస్తారు.. ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని జీవో ఇచ్చారు.. 41 వేల కోట్లు రుణమాఫీ అని చెప్పి 21 వేల కోట్లు చేశామని చెప్పారు.. ఇప్పుడు రైతు రుణమాఫీ పూర్తి అయిందని అంటున్నారు.. బీఆర్ఎస్ సభను చూసి లాగులు తడుపుకుంటున్నారని సెటైర్లు వేశారు.

# మిస్ వరల్డ్ పోటీలపై సీఎం రేవంత్ సమీక్ష

- **పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశం**
- **మే 10న ప్రారంభం కానున్న పోటీలు**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**



తెలంగాణలో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిపేందుకు సీఎం రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కాబోతున్న ఈ పోటీలకు ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో మిస్ వరల్డ్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మిస్ వరల్డ్ 2025 కి సంబంధించి ఏర్పాట్ల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మే 10న మిస్ వరల్డ్ 2025 పోటీలు ప్రారంభం కానున్నాయి.

మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న పార్టిసిపెంట్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ తెలిపారు.

విభాగాలవారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని సీఎం సూచించారు. నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించి పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే ఉగ్రదాడి

- **ముందుగా ఎగ్జిట్ గేట్ వద్ద కాల్పులు, ఎంట్రీ గేట్ వద్దకు టూరిస్టుల పరుగులు..**
- **ఎంట్రీ గేట్ వద్ద ఉన్న ఉగ్రవాదుల కాల్పులు..**

**పహెల్గాం ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

పహెల్గాంలోని బైసరన్ లోయలో పక్కా ప్లాన్ ప్రకారమే ముష్కరులు దాడికి పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఉగ్రవాద దాడిలో ప్రాణాలతో బయటపడిన ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను దర్యాప్తు సంస్థలు తీసుకుంటున్నాయి. కాగా.. వాంగ్మూలాలతో ముష్కరులు మారణహోమం ఎలా చేశారో అనే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో ఉగ్రవాదులు ఉన్నారని వారు వెల్లడించారు. ఈ దాడి సందర్భంగా ఇద్దరు ఉగ్రవాదులు ఎంట్రీ గేటు నుంచి లోపలికి ప్రవేశించగా.. ఒకడు ఎగ్జిట్ గేటు వద్ద కాపలా ఉన్నాడు. ఈ దాడిలో తొలిసారి ఎగ్జిట్ గేటు వద్దే కాల్పులు మొదలైంది. దీంతో సందర్శకులు ప్రాణభయంతో ఎంట్రీ గేటు వైపు పారిపోయారు. అక్కడ ఉగ్రవాదులు వారిపై దాడి చేశారు. మరో ఉగ్రవాది తన సహచరులకు రక్షణ కల్పించేలా సమీపంలోని అడవిలో దాక్కొని ఉండొచ్చని అనుమానిస్తున్నారు. వీరిలో ఇద్దరు సైనిక దుస్తులు ధరించగా.. ఒకడు సంప్రదాయ కశ్మీరీ డ్రెస్‌లో ఉన్నాడు.

ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. పర్యాటకులు ప్రవేశ ద్వారం వైపు పరిగెత్తడంతో మొదటి కాల్పులు జరిగాయి. వెంటనే గందరగోళం, భయాందోళనలు చెలరేగాయి. అయితే, ఇద్దరు ఉగ్రవాదులు వారిపై ఆకస్మికంగా దాడి చేయడానికి అప్పటికే అక్కడ ఉన్నారు. ఎంట్రీ గేట్ దగ్గర ఉగ్రవాదులు పర్యాటకులందరినీ ఒక్కచోట చేర్చారు. ఆ తర్వాత మహిళలు, పురుషులను వేరు చేశారు. అయితే, ప్రజలు అందుకు నిరాకరించారు. ఆ తర్వాత హిందువులను, ముస్లింలను వేరువేరుగా ఉండాలని చెప్పారు. దానికి కూడా బాధితులు నిరాకరించారు. ఆ తర్వాత కాల్పులు జరిపే ముందు కల్మా (ఇస్లామిక్ విశ్వాస ప్రకటన) పఠించమని ఉగ్రవాదులు కోరారు. ఆ తర్వాత హిందూ పురుషులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ఇకపోతే, ఎంట్రీ గేట్ నుంచి వచ్చిన నేవీ అధికారి లెఫ్టినెంట్ వినయ్ నర్వాల్ ఉగ్రవాదుల కాల్పులకు గురైన మొదటి వ్యక్తిగా ఉన్నారు. టీ స్టాల్, భేల్పురి స్టాల్ ప్రాంతం సమీపంలో అత్యధికంగా ప్రాణనష్టం సంభవించింది. అక్కడ చాలా మంది గుమిగూడారు. దాడి తర్వాత ఉగ్రవాదులు పార్క్ ఎడమ వైపున ఉన్న గోడపై నుండి దూకి పారిపోయారని అధికారులకు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

మరోవైపు, ఇద్దరు ఎఫ్ఎస్ఎల్ సభ్యులతో కూడిన ఆరుగురు సభ్యుల ఎన్ఐఏ బృందం స్పాట్ లో దర్యాప్తు కొనసాగిస్తోంది. అటవీ ప్రాంతం, ఉగ్రవాదులు బయటకు వచ్చే మార్గాన్ని ఎన్ఐఏ వీడియో తీస్తోంది. బైసరన్ పార్క్‌లో దుకాణాలు కలిగి ఉన్న 45 మంది స్థానికులు, పోనీ రైడ్ ఆపరేటర్లను ప్రశ్నిస్తున్నారు. కాల్పులు జరుగుతుండగా ఒక పర్యాటకుడు 'అల్లాహు అక్బర్' అని మూడుసార్లు నినాదాలు చేస్తున్న వీడియోలో బంధించబడిన జిప్‌లైన్ ఆపరేటర్‌ను కూడా విచారిస్తున్నారు. అంతేకాకుండా, ఉగ్రవాదులు "మొబైల్ పెయిడ్ అప్లికేషన్"ను ఉపయోగించారని ఎన్ఐఏ ఉన్నతాధికారులు తెలిపారు. వారు "పెయిడ్ ఎన్‌క్రిప్టెడ్ మొబైల్" ద్వారా పాకిస్థాన్ హ్యాండ్లర్లతో సంభాషించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, దక్షిణ కశ్మీర్‌లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ ను ముమ్మరం చేశాయి.



# ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్..



మొదటిపేజి తరువాయి

మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు.

ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు. ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

# మేము ఇచ్చిన స్వేచ్ఛతోనే బీఆర్ఎస్ సభ జరిగింది..

- **కేసీఆర్ పై మండిపడిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..**
- **కేసీఆర్ పదేళ్లలో చేయలేని రుణమాఫీని సీఎం రేవంత్ ఏడాదిలోనే చేశారు..**
- **కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి..**
- **ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉండాలి: జగ్గారెడ్డి**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**



బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కేసీఆర్ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కౌంటర్ ఇచ్చారు. రైతు రుణమాఫీపై ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ పూర్తి చేశారు.. కాంగ్రెస్ చేసిన రుణమాఫీకి.. కేసీఆర్ చేసిన రుణమాఫీకి తేడా ఉందన్నారు. ఏడాదిలో 22 వేల కోట్లు మాఫీ చేశారు సీఎం రేవంత్.. పదేళ్లలో కేసీఆర్ చేసిన మాఫీ 20 వేల కోట్లు అన్నారు.. ఏడాదిలో 22 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పనా? అని ప్రశ్నించారు. పదకొండు ఏండ్లలో 20 వేల కోట్లు ఇవ్వడం గొప్ప నో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లు సమయం ఉన్నా.. సీఎం రేవంత్ మీలా సాగదీయలేదన్నారు. ఈ రెండింటి మధ్య తేడాను తెలంగాణ రైతులు గమనించాలని జగ్గారెడ్డి సూచించారు.

ఇక, సన్న వడ్లకి క్వింటకు రూ. 500 బోనస్ పై రైతులు సంతోషంగా ఉన్నారని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఐదు ఎకరాల్లో సాగు చేస్తే..75 వేలు బోనస్ వస్తుంది.. రైతులను తప్పుదోవ పట్టించేలా కేసీఆర్ మాట్లాడుతున్నారు.. సన్నబియ్యంతో సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ లను శభాష్ అంటున్నారు ప్రజలు.. గొప్పలు చెప్పడం లేదు.. ఇది వాస్తవం అన్నారు. ఇక, ఆర్టీసీ బస్సుల్లో మహిళలు కొట్లాడుతున్నారని కేసీఆర్ అంటున్నారు.. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తప్పా అని అడిగారు. సీటు దొరకని వాళ్ళు తిట్టుకుండొచ్చు.. సీట్లో కూర్చున్న మహిళలు మెచ్చుకుంటారు కదా.. గతంలో కేసీఆర్ ఆర్టీసీని కనుమరుగు చేశాడని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

అయితే, కేసీఆర్ విమర్శిస్తున్నారంటే ఉచిత బస్సు సక్సెస్ అయినట్టే.. ఆయనకు నష్టం కలుగుతుంది కాబట్టి ఆర్టీసీ ఉచిత ప్రయాణం వేస్ట్ అనే అంటాడని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మా దగ్గర నుంచి మహిళ రైతులు గుడిమల్కాపురం వరకు వస్తున్నారు.. ఏడాదికి 4 వేల కోట్లు మహిళలకు ఇస్తున్నాం.. తప్పా.. ఉచిత బస్సు తీసేయండి అంటున్నారా..? కేసీఆర్ క్లారిటీ ఇవ్వండి.. బీఆర్ఎస్ సభ జరగడానికి మేము ఇచ్చిన స్వేచ్ఛనే కారణం.. మీ హయంలో మమల్ని అరెస్టులు.. ఆపే వాళ్ళు అని మండిపడ్డారు. మా పోలీసులు మీరు రోడ్ల మీద డాన్సులు చేసుకుంటూ సభలకు పోయినా.. ఏం అనలేదు.. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి.. మంచిగా ఉండాలి.. ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉండాలి అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కోరారు.

# కేసీఆర్ దుఃఖం దేనికి? అధికారం పోయిందనా లేక అవినీతిబయటపడుతోందనా?

- **చట్టం పేద ప్రజలకు చుట్టంలా ఉండాలి**
- **అందుకే భూభారతి చట్టం తీసుకొచ్చాం**
- **మాజీ సీఎం కేసీర్ పై పొంగులేటి ఫైర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

తప్పు చేశారు కాబట్టే రెండు సార్లు అవకాశం ఇచ్చిన ప్రజలే మూడోసారి బీఆర్ఎస్ కు వాతలు పెట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దుఃఖం వస్తోందని పదే పదే అంటున్నారని పదవి పోయిందని దుఃఖం వస్తోందా? లేక మీ అవినీతి బయటపడుతోందని దుఃఖం వస్తోందా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూడలేకే కేసీఆర్ కు దఃఖం వస్తోందని విమర్శలు గుప్పించారు. ఇవాళ కామారెడ్డి జిల్లా షట్ పల్లి, వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారులు మాట వినలేదని గతంలో కేసీఆర్ రెవెన్యూ వ్యవస్థనే రద్దు చేశారని పది రోజుల్లో గ్రామాల్లో రెవెన్యూ అధికారులను నియమిస్తామని చెప్పారు. జూన్ 2 నుంచి ఆగస్టు 15 లోపు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

**మీవి పగటి కలలే:**

రూ. 8.19 లక్షల కోట్ల అప్పులు చేసి ధనిక తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసి బీఆర్ఎస్ మా చేతిలో పెట్టిందని మంత్రి ధ్వజమెత్తారు. పదేళ్లలో రెండు పడక గదుల ఇళ్లు ఎంత మందికి ఇచ్చారో మాజీ సీఎం చెప్పాలన్నారు. పదేళ్లలో పూర్తి చేయకుండా మొండిగోడలు ఉంచిపోతే పూర్తి చేసి మేము ప్రజలకు ఇస్తున్నామన్నారు. పేదల కన్నీరు తీర్చేది ఇందిరమ్మ ప్రభుత్వం అన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కట్టించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అన్ని వర్గాలను ఆదుకునే విషయంలో ఈ ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదన్నారు. అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్న వారి కలలు కలలుగానే మిగులుతాయన్నారు.



# పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోంది..

**పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**



పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు.

పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైన చర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు.

ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుంది.. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి..

370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం..

- **రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం**
- **హైదరాబాదులో మరొకసారి భారీగా డ్రగ్స్ అండ్ గంజాయి పట్టివేత**
- **ఇద్దరు డ్రగ్స్ స్మగ్లర్ ని అరెస్ట్ చేసిన హెచ్ న్యూ విభాగం**
- **కోటి 40 లక్షల విలువైన డ్రగ్స్ గంజాయి స్వాధీనం**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

డ్రగ్స్ యువత జీవితాలను చిత్తు చేస్తోంది. మాదకద్రవ్యాల కట్టడికి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడడం లేదు. హైదరాబాద్ లో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది. నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. రూ.1.40కోట్ల విలువైన డ్రగ్స్, గంజాయి స్వాధీనం చేసుకున్నారు అధికారులు. నగర అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు..

హైదరాబాద్ నార్కొటిక్ ఎన్ఫోర్స్మెంట్ వింగ్, నల్లకుంటా పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారని తెలిపారు. వినియోగదారులు పేడ్లర్లుగా మారుతున్నారన్నారు. నల్లకుంటలో దాడులు నిర్వహించి డ్రగ్ పేడ్లర్ హర్షవర్ధన్, సప్లయ్ కం పేడ్లర్ శ్రీనివాస రాహుల్ లోకల్ పేడ్లర్స్ అభిషేక్, దవల్ ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. డార్క్ వెబ్ ద్వారా పరిచయాలు పెంచుకుని పేడ్లర్ గా అభిషేక్ మారాడని వెల్లడించారు.

హర్షవర్ధన్ ప్రధాన అంతర్రాష్ట్ర పెడ్లర్ అని తెలిపారు. 1380 గ్రాముల హైడ్రోపోనిక్ గంజా(ఓజి కుష్), 44LSD బోల్ట్స్, 10వేల రూపాయలు క్యాష్, 6మొబైల్స్, 2ద్విచక్ర వాహనాలు, పార్కింగ్ మెటీరియల్స్ సీజ్ చేసామని తెలిపారు. మొత్తం పట్టుబడ్డ డ్రగ్ వాల్యూ 1.40కోట్లు ఉంటుందని వెల్లడించారు. స్నాప్ చాట్, వివిధ యాప్స్ ద్వారా డ్రగ్స్ అమ్మకాలు చేస్తున్నారు. చదువుకున్న యువత ఎక్కువగా మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు.. పిల్లలపై తల్లి దండ్రులు దృష్టిసారించాలి.. హైదరాబాద్ లో డ్రగ్స్ తీసుకురావాలంటేనే భయపడుతున్నారు..

మాధకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నాం.. పోలీసులు కంట్రోల్ చేస్తున్నారు.. నిందితుడు హర్షవర్ధన్ ఒక్కో రోజే 10లక్షలు, మిగతా రోజుల్లో లక్షల్లో ట్రాన్సక్షన్ యాప్ ద్వారా బదిలీ చేసాడు.. డిటిడిసి కొరియర్ ద్వారా డ్రగ్స్ సప్లయ్ చేస్తున్నారు.. ఇందులో హవాలా ఆపరేటర్స్, క్రిప్టో కరెన్సీ ప్రమేయం ఉంది. నిందితుడు హర్షవర్ధన్ శ్రీవాస్తవ జబల్పూర్, మధ్యప్రదేశ్ లో ఉంటాడు.. డబ్బు అవసరమయ్యే వ్యాపారాన్ని ప్రారంభించాడు.. సులభంగా డబ్బు సంపాదించాలని టార్గెట్ పెట్టుకున్నాడు.. Reddit కమ్యూనిటీ ద్వారా డ్రగ్‌ని ఎలా సేకరించాలి సరఫరా చేయాలో నేర్చుకున్నాడు అని సీపీ తెలిపారు.

# చంపే హక్కు ఎవరిచ్చారు..?

మొదటిపేజి తరువాయి



లాంటి వారిని అరెస్ట్ చేశారు.. మోదీని వరవర రావు హత్య చేస్తారా..? మావోయిస్టులు కాదు అన్ని కమ్యూనిస్టు పార్టీలు మా చుట్టాలే..

చంపే హక్కు ఎవరిచ్చారు..? చర్చలకు వస్తామంటే కూడా చంపడం సరైనా విధానం కాదు.. చర్చలకు రావద్దా..? దేశంలో ముస్లింలు ఉండొద్దు, కమ్యూనిస్టులు ఉండొద్దు, ప్రశ్నించే వారు ఉండొద్దు అనే సిద్ధాంతం బీజేపీది.. ఎవరు దుర్మార్గులు ? గోద్రా అల్లర్లో జైలుకు వెళ్ళి వచ్చిన అమిత్ షా దుర్మార్గుడా..? లేక ప్రజల పక్షాన పోరాటాలు చేస్తున్న కమ్యూనిస్టులా..? కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.. ఈ అంశాన్ని న్యాయస్థానాలు సుమోటోగా తీసుకోవాలి.. కేంద్ర బలగాలు సృష్టిస్తున్న ధమనఖాండను వెనక్కు తీసుకునే విధంగా న్యాయస్థానాలు ఆలోచన చేయాలి..మా సింగిల్ ఎజెండా ఒక్కటే మావోయిస్టులను శాంతి చర్చలకు పిలవాలి' అని కూనంనేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏఐవైఎఫ్ 2వ మహాసభలకు బయలుదేరిన వలిగొండ మండల నాయకులు

**మండల కార్యదర్శి పోలే పాకయాదయ్య**

**వలిగొండ,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా రెండవ మహాసభలు యాదగిరిగుట్టలో జరుగు మహాసభకు బయలుదేరిన,ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి జండా ఊపి ప్రారంభించిన సిపిఐ మండల కార్యదర్శి పో లపాక యాదయ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం ప్రాణార్పణం చేసిన భగత్ సింగ్ రాజ్ గురుసుకుదేవ్ చంద్రశేఖర అజాద్ అల్లూరి సీతారామరాజు వంటి అమరవీరుల వారసత్వాన్ని పూనికే పుచ్చుకొని యువజన సాధన హక్కులకై సామాజిక అభివృద్ధికై పాటుపడుతూ యువజన ఉద్యమాలకు వేదికగా ముందుకు సాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమములో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కార్యదర్శిలు మారోజు నరసింహ చారి,సుద్దాల సాయికుమార్,ఏఐవైఎఫ్ మాజీ నాయకులు కట్ల యాదగిరి,మేడి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ఇండ్లు నిర్మించుకున్న వారినీ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చాలి.

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి.**



**కొండాపూర్,ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం ):**ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పటినుండి అర్హులైన నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చేర్చి అందరికీ లబ్ధి చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయిల్ రెడ్డి నరసింహారెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 120 గజాల లోపు ఇండ్లు కట్టుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లలో అవకాశం కల్పించాలని చేదోడు వాదోడుగా ప్రభుత్వం అండగా ఉంటూ వారికి ఆసరాగా 5 లక్షల రూపాయల సహాయాన్ని అందజేయాలని కోరారు.గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన వారికి ఇండ్లు ఇవ్వలేదని మన ప్రభుత్వం అయినా వారికి అవకాశం కల్పించాలని కోరారు. అర్హుల జాబితాలో చేర్చి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల లబ్ధిదారులకు మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ. జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ. వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని అర్హులైన వారందరికీ సొంతింటి కలను నెరవేర్చాలని నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## మంచి నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారం

**శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్**

**శంకర్ పల్లి ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం ):**నీరు జీవనాధారమే కాదు ప్రాణాధారమని కాబట్టి వేసవిలో ప్రజల దాహార్తిన తీర్చడానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ (సతీష్) పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రయాణీకులకు దాహార్తిని తీర్చడానికి కీ.శే.ఎం.నర్సింహస్వామి (బీసీ నాయకులు, ప్రముఖ జర్నలిస్ట్), అలాగే కీ.శే.వడ్ల మోనాచారి (సామాజిక కర్త) పేరిట చలివేంద్రాన్ని ప్రారభించిడం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కార్యక్రమాలను చేయాలన్నారు. వికారాబాద్ రైల్వే శాఖ ఆఫీసర్ వినోద్ రెడ్డి మాట్లాడుతూ నరేష్ అన్న పేరిట, వేణేంద్రచారి నాన్న పేరిట ప్రయాణీకుల దాహాన్ని తీర్చడానికి నీటిని అందించడం అభినందనీయమన్నారు. శంకర్ పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ రవిందర్ మాట్లాడుతూ సేవా ఫౌండేషన్ వాళ్ళు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జెనరల్ సెక్రటరి వేణేంద్రచారి, టీచర్ ఆర్ కళావతి, ఫౌండేషన్ సభ్యులు కరాటే రవీందర్, కార్తిక్ యాదవ్, వికారాబాద్ మాజీ కౌన్సిలర్ చంద్రశేఖర్, వినయ్ కుమార్ గౌడ్, ధీరజ్, శ్రీశైలం, రైల్వే సిబ్బంధి, ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు మెరుగైన వసతులు కల్పించాలి

**వలిగొండ,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎండ తీవ్రతతో రైతులు ఇబ్బందులు పడకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం రోజున మండల పరిధిలోని ఏదులగూడెం గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు ఎండకు దాన్యం దగ్గర ఉండి ఆరబెట్టి చూసుకోవాల్సి వస్తుందని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చల్లని మంచినీరు నీడ కోసం టెంటు సౌకర్యం కల్పించాలని అన్నారు.తొందరగా తూకాలు వేసి వెంటనే ఎగుమతులు చేయాలి అన్నారు.ధాన్యం కనుగోలు కేంద్రంలోని రైతులకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి మజ్జిగ సరఫరా చేయాలని సూచించారు,



# వీడిసి వాళ్లది ఎటువంటి తప్పు లేదు-శ్రీధర్

- నేను ఒప్పకున్న డబ్బులకంటే మా అన్నకు ఎక్కువగానే చెల్లించాను.
- నాపై తప్పుడు ఆరోపణలు చేస్తుంది-మా అన్న వదినలే..!
- విలేకరుల సమావేశంలో అంబటి శ్రీధర్

**ఆర్మూర్,ఏప్రిల్:29(ప్రజాక్షేత్రం):**

అంకాపూర్ లోని గ్రామ అభివృద్ధి కమిటీ పెద్దల సమక్షంలో అన్న శ్రీకాంత్ కు 73 లక్షలు చెల్లించి రెండు ప్లాట్లు, ఒక ఇల్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నా నని అంబటి శ్రీధర్ చెప్పారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబటి శ్రీకాంత్, అంబటి శ్రీధర్ అనే ఇద్దరు అన్నదమ్ములం విదేశాలకు వెళ్లి కష్టపడి ఆస్తులు సంపాదించామని చెప్పారు. తన పెళ్లి అయిన తర్వాత అమ్మ ఆస్తులు పంచి ఇవ్వాలని అన్నకు చెప్పడంతో తీవ్రంగా కొట్టాడన్నారు. దీంతో అమ్మ లక్ష్మి గ్రామ అభివృద్ధి కమిటీని ఆశ్రయించిందన్నారు. విడిసి ఆధ్వర్యంలో ఇద్దరం రెండు ప్లాట్లు, ఒక ఇల్లు గురించి వేలం పాట పాడడం జరిగిందన్నారు. తన వద్ద నుంచి రూ. 73 లక్షలు చెల్లించి 2 ప్లాట్లు, ఒక ఇంటిని అన్న శ్రీకాంత్ రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చాడన్నారు. డబ్బులు తీసుకున్న తర్వాత బెదిరించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో అన్నయ్య శ్రీకాంత్ ఎందుకు రాలేదన్నారు. తనను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నచ్చజెప్పడంతో తాను ఒప్పందం కంటే అదనంగా రూ. 2 లక్షల 70 వేలు అధికంగా ఇచ్చానని చెప్పాడు. డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత వీడీసీ వారు దౌర్జన్యం చేశారని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత అన్న, వదినలు ఇల్లు ఖాళీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి సంబంధించిన 6 లక్షల పైచిలుకు డబ్బులను మధ్యవర్తిగా ఉన్న భూమన్న వద్ద పెట్టడం జరిగిందని, ఇల్లు ఖాళీ చేసిన వెంటనే భూమన్న వద్ద నుంచి తీసుకోవచ్చన్నారు. శ్రీకాంత్ కు మొదట 23 లక్షలు, రెండోసారి నాలుగు లక్షలు, మూడోసారి 20 లక్షలు బ్యాంక్ అకౌంట్ లో 20 లక్షలు డబ్బులు చెల్లించినట్లు ఆయన వివరించారు. చెల్లించిన రశీదులను చూయించారు. విడిసి సభ్యులు అన్న శ్రీకాంత్ ను ఏనాడు బెదిరించలేదన్నారు. అంబటి లక్ష్మి మాట్లాడుతూ చిన్న కుమారుడు శ్రీధర్ పెళ్లి తర్వాత ఆస్తి పంపకం చేయాలని చెప్పడంతో పెద్ద కొడుకు శ్రీకాంత్, కోడలు సాహితి కలిసి కొట్టడంతో విడిసిని ఆశ్రయించానన్నారు. కొడుకులిద్దరూ ప్లాట్లు, ఇంటి కోసం విడిసి సభ్యుల ఎదుట వేలంపాట పాడడం జరిగిందన్నారు. ఇందులో చిన్నకుమారుడు శ్రీధర్ రెండు ప్లాట్లు, ఇంటిని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించిన తర్వాత పెద్ద కుమారుడు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని చెప్పారు. అయితే డబ్బులు తీసుకున్న తర్వాత బెదిరించారని చెప్పడం పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో నిహారిక, స్వరూప పాల్గొన్నారు.







## ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**సిగ్గుచేటని,మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసిన వికలాంగుడు**

జమ్మికుంట,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లు తెలంగాణ రాష్ట్రానికి రాగానే అవి ఇందిరమ్మ పేరు మార్చి పేద ప్రజలకు వికలాంగులకు మొండి చేసి చూపుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్లు ఇస్తున్నారని దానికి ప్రభుత్వ అధికారులు మద్దతు తెలపడం సిగ్గుచేటని ఒక వికలాంగుడు మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడం జమ్మికుంట ప్రజల నీ విస్మయానికి గురిచేస్తుంది.అట్టి విషయాన్ని నిరసిస్తూ బిజెపి నాయకులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వచ్చిన ఇండ్లను ఆ పేరుతోనే విడుదల చేయాలని అధికారులు పేరు మార్చడం తప్పు పడుతున్నామని అన్నారు,అలా జరిగిన పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం ముందు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు.

## కరెంట్ షాక్ తగిలి ఆవు మృతి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామంలో బేగరి శివ అతని ఆవు నాగర్ కూడా గ్రామంలో మహిపాల్ రెడ్డి, ఇంటి వద్ద మేయడానికి వెళ్ళగా హఠాత్తుగా కరెంట్ షాట్ తగిలి అక్కడక్కడే మృతి చెందింది, ఈ ఆవి విలువ 60 వేల రూపాయలు ఉన్నట్లు ఆయన తెలిపారు. తమకు ప్రభుత్వ నుండి సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా, నాగర్ గూడ, మైపాల్ రెడ్డి, ఇంటి వద్ద గత కొద్ది రోజుల నుండి ట్రాన్స్పర్ మాకు కంచ లేకపోవడంతో నాగర్ కూడా సబ్ స్టేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఆవు మృతి చెందిందని శివ ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ వారు ఏమాత్రం కూడా పట్టించుకోకపోవడంతో ఈ ఆవు మృతి చెందిందని ఆయన రోదిస్తూ తెలిపారు



ఒకవేళ ట్రాన్స్పర్ కి కంచ ఏర్పాటు చేసినట్లయితే తమ ఆవు బతికి ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా నాగర్ గూడ, సబ్ స్టేషన్ అధికారులు, స్పందించ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని ఆయన అధికారులు కోరారు.

## చింతలపూడి నగర పంచాయతీలో రెన్నోవటేషన్‌కి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం ):**చింతలపూడి మున్సిపల్ కార్యాలయం లో రెన్నోవటేషన్ కార్యక్రమానికి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ భూమి పూజ చేసి ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం, వార్డు సచివాలయము విడివిడిగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని రోషన్ కుమార్ తెలిపారు.పట్టణంలో పారిశుధ్యం ఇతర అభివృద్ధి పనులపై దృష్టి కేంద్రీకరించాలని రోషన్ కుమార్ కమిషనర్ రాంబాబు ను ఆదేశించారు.





## ఆర్మూర్ లో బీసీ జేఏసీ నిరసన ర్యాలీ-విజయవంతం

**రోజురోజుకు పెరుగుతున్న వీడిసి ఆగడాలు-మాజీ మంత్రి శ్రీనివాస్**

**నిజామాబాద్,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం ):**ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఎం ఆర్ గార్డెన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు బిసి జేఏసీ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కమిటీ దురగతాలను నిరసన ర్యాలీ భారీ ఎత్తున మంగళవారం నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల నివాళులు అర్పించి అనంతరం మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో వీడీసీ అక్రమాలు రోజురోజుకు పెరుగుతున్నాయని మండిపడ్డారు. గీత కార్మికులు డబ్బులు ఇవ్వాలని,రజక సంఘం వారు బట్టలు ఇంతకే ఉతకాలని, గొల్ల కురుమ వారు వీడీసీకి వారికి యాటలు ఇవ్వాలని ఇలాగే ప్రతి ఒక్క కులాలకు అనేక తీవ్ర కట్టుబాట్లను పెట్టుతూ వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారు. గత కొన్ని రోజుల క్రితం తాళ్లరాంపూర్ గౌడ సంఘం కులానికి జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండించారు.కుంకుమ అర్చన జరుగుతుంది అని గౌడ సంఘం కులం మహిళలు గుడి లోపలికి వెళుతుంటే వీడిసి సభ్యులు వారిని అడ్డుకొని మిమ్మల్ని గ్రామ బహిష్కరణ చేసాము మీరు రావద్దు అని వెళ్లగొట్టడం ఎంతవరకు సరైనది అని ప్రశ్నించారు.ఇంతలా జరుగుతుంటే అధికారులు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిని పట్టించుకోకపోవడం అమానుషం అని అన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ అధ్యక్షులు నరసింహచారి, బీసీ జనసభ అధ్యక్షులు రాజారామ్ యాదవ్, యాదవ్, ప్రభాకర్,గంగాధర్,దత్తాత్రి, రాజుల దేవి రఘునాథ్, బట్టు నరేందర్,శంకర్, జీవన్ గౌడ్ గౌడ సంఘం సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ తప్పనిసరి

**మాక్లూర్,ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం):**

ద్విచక్ర వాహనాలు నడిపితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మాక్లూర్ ఎస్. ఐ రాజశేఖర్ అన్నారు.జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ సిబ్బంది డక్ ఫారం జంక్షన్ లో వాహనదారులకు,యువతకు రోడ్డు ప్రమాదాలపై మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ... ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డుపైకి ద్విచక్ర వాహనం వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని అవగాహన కల్పించారు.హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు భద్రతలో భాగంగ రహదారి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు తప్పవని హెచ్చరించారు. హెల్మెట్ తో పాటు సి బుక్, లైసెన్స్, ఇన్సూరెన్స్ పొల్యూషన్,వాహనాల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు.మితిమీరి వేగంతో వెళ్లరాదన్నారు.స్థానిక ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

- ఈ శివకుమార్ యాదవ్ ఎస్సై పెద్దమందడి
- సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

పెద్దమందడి 29(ప్రజాక్షేత్రం): సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్ 100పై అవగాహన కలిగి ఉండాలని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ శివకుమార్ యాదవ్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని చెప్పారు. మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మార్కెట్లోని ప్రజలతో ఎస్ఐ మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్‌స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు. అలాగే రహదారి నిబంధనలను పాటిస్తే ప్రమాదాలను నివారించొచ్చని వాహనదారులు ప్రయాణిస్తున్నప్పుడు సైన్ బోర్డులను గమనిస్తూ వెళ్లాలని ఎస్సై సూచించారు. అతి వేగం అనర్థాలకు దారితీస్తుందన్నారు. వాహనం నడిపేటప్పుడు ఇంటివద్ద మనకోసం భార్యా పిల్లలు ఎదురు చూస్తున్నారనే విషయాన్ని గుర్తించుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే కుటుంబ సభ్యులపై, వాహనాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని, తాగి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే చర్యలు తప్పనిసరి అని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఈ శివకుమార్ సూచించారు.



## తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు**

జమ్మికుంట,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): మొన్న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం రోజున జరిగిన భారత రాష్ట్ర సమితి 25 రజకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను మరో మారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు అన్నారు.మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ,డబల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళితునికి మూడెకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రి నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు వాళ్లకు నెలకు రు.5 వేలు అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాకుండా నేరెళ్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక అడ్డుపైన దళిత యువకులను చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు.మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడుగుతే సంకెళ్లు లేచి జైలుకు పంపించిన చరిత్ర తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు మరియు దళిత గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం వెంచర్లు పెట్టుకొని వారి పొట్ట కొట్టి నాన్న ఇబ్బందులు చరిత్ర వారిది బిఆర్ఎస్ నాయకులదే తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఉచిత గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకం తో పాటు సెల్ఫ్ డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం లోన్స్, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం రైతు సోదరులు పండించిన సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్ షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగ సోదరులు 30 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సుదీర్ఘ పోరాటం న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణపై అధ్యయనం చేయడానికి కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్త పర్యటన చేసిన తర్వాత కమిటీ రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ సబ్ కమిటీ ఏర్పాటు చేసి మంత్రులు నలమంద ఉత్తంకుమార్ రెడ్డి దామోదర రాజనర్సింహ పొన్నం ప్రభాకర్ ధనసరి సీతక్క నేతృత్వంలో రిపోర్టును ప్రభుత్వానికి అందజేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి ఎస్సీలలో ఉన్నటువంటి మాదిగ మాల ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు తో పాటు బీసీ కుల గణన ఆధారంగా కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ఇచ్చిన ఆధారంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి బీసీ కులాలకు రిజర్వేషన్ ఫలాలను అందజేసిన ఘనత తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దక్కింది వామపక్ష తీవ్రవాద నిర్మూలన విషయంలో ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్ యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## చందనోత్సవములో పారిశుధ్యం, తాగునీరు పై ప్రత్యేక దృష్టి సారించండి.

- భక్తుల సౌకర్యార్థం 193 పాయింట్లలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, తాత్కాలిక టాయిలెట్లు, మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

విశాఖపట్నం,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్య నిర్వహణ , తాగునీరు,మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అవసరమగు ఏర్పాటును సక్రమంగా జరిగేటట్లు చూడాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఏప్రిల్ 30 బుధవారం జరిగే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి చందనోత్సవం సందర్భంగా జీవీఎంసీ అధికారులతోకలిసి సింహాచలం కొండపై జీవీఎంసీ చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ చందనోత్సవం సందర్భంగా లక్షలాదిమంది భక్తులు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుంటారని వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ తాగునీరు, పారిశుధ్యం మొదలైన ఏర్పాట్లు చేయడమైనదని తెలిపారు.8వ జోన్ 98 వార్డు పరిధిలోని దేవస్థానం పరిసర ప్రాంతాలైన 9చోట్ల రాజగోపురం,పి ఆర్ ఓ ఆఫీస్, అన్నదానం,తొలిపావంచ మార్గం,అడివివరం కూడలి వరకు పారిశుధ్య పనులు నిర్వహించుటకు 1350 మంది పారిశుధ్య కార్మికులు ఏప్రిల్ 29వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు మూడు రోజులలో ఆరు షిఫ్టుల ద్వారా సేవలు అందిస్తారని అలాగే అన్ని ప్రాంతాలలో శానిటరీ ఇన్స్పెక్టర్లు,సచివాలయం వార్డు శానిటరీ కార్యదర్శులు, శానిటరీ సూపర్వైజర్లు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తారని తెలిపారు. భక్తులకు తాగునీరు అందించే సిబ్బంది డ్రెస్ కోడ్ తో మంచి సేవలు అందించాలని, సిబ్బంది సక్రమంగా పని చేసేందుకు ముగ్గురు పర్యవేక్షకులను ఏర్పాటు చేయాలని అలాగే వారిపై ఒక కంట్రోలింగ్ ఆఫీసర్ను ఉన్న పర్యవేక్షకులకు అదనంగా ఏర్పాటు చేయాలని, ఈ పర్యవేక్షణకు ప్రత్యేకంగా అధికారులకు అదనపు వైర్లెస్ సెట్ లను సమకూర్చాలని, అలాగే సింహాచలం కొండపై తాగునీరు కొరకు ఇబ్బంది లేకుండా అదనంగా ఆరు నీటి ట్యాంకర్లను స్టాండ్ బై ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రధాన ఇంజనీర్ పి శివప్రసాద్ రాజు,ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్ లను మేయర్ ఆదేశించారు.చందనోత్సవం సందర్భంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 193 పాయింట్లలో 20 లీటర్లు చొప్పున 5600 వాటర్ కేన్లను ఏర్పాటు చేయడంతో పాటు 56వేలు అర లీటర్ వాటర్ బోటల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. 21 ప్రాంతాలలో 401 తాత్కాలిక టాయిలెట్లు,5 మొబైల్ టాయిలెట్లు,5 డంపర్ బిన్లు 20 కంపాక్టర్ బిన్నులు 60 లీటర్ల తో ఉన్న 130 బిన్నులు మరియు భక్తుల ఆరోగ్యరీత్యా వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులోకి ఉంచామని మేయర్ తెలిపారు. సింహాచలం పరిసర ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. అనంతరం సేవలకు సిద్ధంగా ఉన్న జీవీఎంసీ ఏర్పాటు చేసిన సిబ్బందితో మాట్లాడుతూ సేవలలో అలసత్వం వహించకుండా వారు అందించే సేవ భక్తి మార్గంగా ఉండాలంటూ సూచిస్తూ,వారికి అవసరమగు వాటిని ఏర్పాటు చేయాలని , ఈ కార్యక్రమంలో జీవీఎంసీ చేస్తున్న ఏర్పాటు ఇబ్బందులు లేకుండా ప్రజల సౌకర్యార్థం చేస్తున్న సేవలను నిత్యం పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షిస్తూ తగిన ఏర్పాట్లను చేయాలని ప్రధాన వైద్యాధికారికి,ఇతర అధికారులకు మేయర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ టి శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్‌కుమార్,జోనల్ కమిషనర్లు కనకమహాలక్ష్మి, బి.రాము, డిసిఆర్ ఎస్ .శ్రీనివాస్, పర్యవేక్షక ఇంజనీర్లు సంపత్ కుమార్, కేవీఎన్ రవి,, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్,శాంతిరాజ్, మురళీకృష్ణ, ఏసీపి శాస్త్రి,సహాయక వైద్యాధికారులు,98వ వార్డు కార్పొరేటర్ వరాహ నరసింహం తదితరులు పాల్గొన్నరు.

## కడుపు ఎందుకు మండుతోంది కేసీఆర్...!

- ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా లేక ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...?
- తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు

ఖమ్మం,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): నేలకొండపల్లి మండలం కేంద్ర మొన్న వరంగల్ లో జరిగిన సభలో ఈ రాష్ట్రాన్ని చూస్తుంటే కడుపు మండుతోంది అని మాట్లాడారు కేసీఆర్ . ఇందిరమ్మ రాజ్యంలో పేదోడు సన్న బియ్యం తింటున్నందుకా...! ఇందిరమ్మ ఇళ్లు పేదోళ్లకు ఇస్తున్నందుకా...? లేక రైతు సోదరులకు రుణమాఫీ సక్రమంగా చేసినందుకా...? ఎందుకు అని అడుగుతున్నాను అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భూ భారతి 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సుర్దేపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అనాలోచితంగా ... ఆర్భాటంగా ధరణి చట్టాన్ని రూపొందించిందన్నారు. పింక్ కలర్ షర్ట్ వేసుకున్న వారందరికీ చట్టాన్ని చుట్టం చేశారని ఆరోపించారు. వారి హయంలో మూడున్నరేళ్ల పాటు ధరణి ఉన్నా కనీసం విధివిధానాలు రూపొందించలేదని విమర్శించారు. ధరణి చట్టం వల్ల ఎంతో మందికి నష్టం జరిగింది తప్ప లాభం జరగలేదని తెలిపారు. ఆ నష్టాన్ని , కష్టాన్ని పూడ్చేందుకే భూ భారతి చట్టాన్ని ఇందిరమ్మ రాజ్యంలో.... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తీసుకు రావడం జరిగిందన్నారు. 18 రాష్ట్రాల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించాక... ఆ చట్టాల్లో ఉన్న మంచి చెడులను అన్నింటినీ మేధావులు, రిటైర్డ్ అధికారులు, సీనియర్ కలెక్టర్లు తో చర్చించి పేదోళ్లకు న్యాయం జరిగే విధంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. సమస్య ఏదైనా దానికి భూ భారతి తో శాశ్వత పరిష్కారం జరిగేలా ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే చట్టం పనిచేయదని పార్టీలకు అతీతంగా ఏ పార్టీకి చెందిన వారైనా వారి సమస్యల్లో న్యాయం ఉంటే కచ్చితంగా వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. మేము తీసుకొచ్చిన చట్టంలో విధి విధానాలను వందరోజుల్లోనే రూపొందించి వాటిని ప్రజలకు అంకితం చేసే కార్యక్రమం ఈ నెల 14వ తేదీన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి రోజున నిర్వహించడం జరిగిందన్నారు. ఈ చట్టం ప్రజలందరికీ చుట్టంలా పనిచేస్తుందని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతుల పాలిట శాపం

- విద్యుత్ లైన్ ఏర్పాటుకు 17వేల రూపాయలు తీసుకొని రెండేళ్లయిన లైన్ ఏర్పాటు చేయని లైన్మెన్ మధు
- సార్ల ఖర్చులు ఉంటాయని అదనంగా మరో 3వేల రూపాయలు.
- నిర్లక్ష్యం వహించిన లైన్మెన్ పై చర్యలు తీసుకోవాలని రైతు ఆగ్రహం.



కొండాపూర్,ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం): బోరుబావి వద్దకు విద్యుత్ లైన్ కావాలని డిడి కొరకు 17వేల రూపాయలు ఫోన్ పే 3000 రూపాయల నగదు తీసుకొని దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యుత్ ఏర్పాటు చేయని పరిస్థితి...

వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మన్సన్ పల్లి గ్రామానికి చెందిన మందుల గోపాల్ తండ్రి అంజయ్య అతను సర్వే నెంబరు 2522లో రెండు బోర్లు వేసుకున్నాడు.ఈ గ్రామానికి లైన్మెన్ మధు ఉండడంతో మాకు కరెంటు స్తంభాలు విద్యుత్ లైన్ కావాలని అడగగా డిడి కట్టాల్సి ఉంటుంది దానికి 17వేల రూపాయలు ఖర్చు అవుతాయని రైతు గోపాల్ కు తెలపడంతో తన కుమారుని ఫోన్ పే లో నుండి ఫిబ్రవరి 11 2023 సంవత్సరంలో 9989867303 ఫోన్ నెంబర్ కు 17,000 పంపాడు అప్పటినుండి నేటి వరకు విద్యుత్ లైన్ ఏర్పాటు చేయలేదు. గ్రామాల్లోకి లైన్మెన్ వచ్చినప్పుడు బాధిత రైతు రెండు సంవత్సరాల నుండి అడగగా వారం తర్వాత వస్తాయి నెలరోజులు ఆగండి మీ కాగితాలు సరిగా లేవు ఎల్లాడితే పనులు కావు వచ్చే వరకు ఓపిక పట్టాలి వంటి మాయమాటలు చెప్పి రెండు సంవత్సరాలు గడిపాడు.రైతుల పాలిట ఇంత నిర్లక్ష్యం వహించిన లైన్మెన్ పై మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా స్థాయి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతు డిమాండ్ చేశారు.

**మండల విద్యుత్ అధికారి వివరణ**

డిడి అమౌంటు ఎంత ఉంటే అంతే తీసుకోవాలి డిడి 5000 నుండి 7000 మధ్యలో ఉంటుంది పై అధికారుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేయకూడదు 2023లో నేను కొండాపూర్ మండలానికి రాలేను విచారణ చేసి చర్యలు తీసుకుంటాను.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి తహశీల్దార్ కి ఆహ్వానం

**క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి తహశీల్దార్ కి ఆహ్వానం**

ఖమ్మం,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో సయ్యద్ ఇషాద్ మరియు షేక్ సో అందుమీయ మెమోరియల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ ని ముస్లిం మైనార్టీ ఖమ్మం జిల్లా నాయకులు మహ్మద్ అజ్గర్,గ్రామ నాయకులు రిజ్వాన్,బసవయ్య,ప్రశాంత్,సల్మాన్ గ్రామస్తులందరి తరపున ఆహ్వానించారు అలాగే ముదిగొండ,నేలకొండపల్లి, కూసుమంచి, చింతకాని,ఖమ్మం రూరల్ మండలాల స్థాయి క్రీడాకారులు ఆసక్తి కలవారు ఎంట్రీ ఫీజు 800 కట్టి పాల్గొనవచ్చని న్యూ లక్ష్మీపురం గ్రామంలో మే 1వ తారీఖున గురువారం ఉదయం 10 గంటలకు టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి 20,000/రూ (సయ్యద్ రిజ్వాన్ నహేద) ద్వితీయ బహుమతి 12,000/(సయ్యద్ రిజ్వాన్ నహేద) తృతీయ బహుమతి గడ్డం రాధ జ్ఞాపకార్థం గడ్డం శ్రీనివాస్ టెంట్ హౌస్ 10,000/బెస్ట్ బ్యాట్స్ మెన్,బెస్ట్ బౌలర్ షీల్డ్స్ 2,000/దాత గడ్డం మల్లిఖార్జున్ (సాయి కౌశల్ డిజిటల్స్) ఎంట్రీలు పంపడానికి చివరి తేదీ ఏప్రిల్ 30 వరకు మాత్రమే అని నిర్వాహకులు తెలిపారు.



## ఐపీఎల్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్**

వలిగొండ,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వలిగొండ స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ హెచ్చరించారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో యువత క్రికెట్ బెట్టింగ్ కి పాల్పడి మీ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. బెట్టింగ్ పాల్పడిన చాలా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది అన్నారు, అలాగే మద్యం గంజాయి వంటి వాటికి కూడా దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా గంజాయి రవాణా చేసిన విక్రయిస్తున్న అలాగే క్రికెట్ బెట్టింగ్ కి పాల్పడినట్లు




తెలిసిన వెంటనే ఈ నెంబర్ కు 8712662484 సమాచారమవ్వాలని కోరారు.

## ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు నియామకం

**మంగరాయి వెంకటేశ్వర్లు**

అడ్డాకుల ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): సమాచార హక్కు చట్టం అక్టీవిస్ట్స్ పోరం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా, అడ్డాకుల మండలం, బలిదుపల్లి గ్రామానికి చెందిన, మంగరాయి వెంకటేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నాడు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వాధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందిగా అమలు కు కృషి చేస్తానని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారనే ప్రభుత్వ కార్యాలయాలో పారదర్శకత, జవాబు దారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో, తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులుగా అడ్డాకుల మండలానికి చెందిన మంగరాయి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం నాడు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వాధికారులను సమన్వయం చేసుకుంటూ, జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టిఐ పై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటాను అని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబు దారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించడం రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.





(Regd.No:671/2024)

తేదీ: 28-04

నియామక పత్రం

...చార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరం సంస్థ నందు

...తి ....మంగరాయి వెంకటేశ్వర్లు తండ్రి గంగన్న....

జిల్లా అధ్యక్షులు - మహబూబ్ నగర్ ....హో...

...ంచనైనది. ఈ రోజు నుండి సంస్థ నియమనిబంధనల ప్రకా...

...క్షణతో సంస్థ నందు భాధ్యతలు చేపడుతూ,ఒక వేళ క్రమశిక్ష...

...ంచినచో సంస్థ నియమనిబంధనల ప్రకారం మీ పైన చర్య...

...ని పదవి నుండి తొలగించబడును.



## విద్యుత్ ఘాతంతో వరి కోత మిషన్ దగ్ధం

- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమో... లేక ఆలసత్వమో...?
- ఓవైపు రైతాంగం మరోవైపు ప్రజానీకం ప్రాణాలను అరచేతిలో
- భయం భయంగా బతకాల్సొచ్చిన పరిస్థితి ఏర్పడింది.

**తుంగతుర్తి ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమో...లేక ఆలసత్వమో...? కానీ ఓవైపు రైతాంగం మరోవైపు ప్రజానీకం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయం భయంగా బతకాల్సొచ్చిన పరిస్థితి ఏర్పడింది. ప్రమాదకరంగా మారిన విద్యుత్ తీగలను సరిచేయాలంటూ గత కొంతకాలంగా ఆ శాఖ అధికారులు, సిబ్బందిని స్వయంగా సంబదీకులు కలిసి చెప్పుకున్నప్పటికీ "ఆ చెవి ద్వారా విని ఈ చెవి నుండి వదిలేసినట్లుగా" పరిస్థితి మారింది.చివరికి వీరి నిర్లక్ష్యంతో పొలాల్లో వరి కోత మిషన్ విద్యుత్ తీగలకు తగిలి తగలబడిపోగా డ్రైవర్ త్రుటిలో ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలో నెల కొన్న ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామంలోని ఎస్సీ కాలనీ గృహాల మీదుగా హై ఓల్టేజి విద్యుత్ వైర్లు వెళ్లాయి. ఫలితంగా గతంలో ప్రమాదవశాత్తు ఇండ్లు కూడా దగ్ధమయ్యాయి. అయితే ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ దృష్టికి ప్రజలు తీసుకెళ్లగా పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. కానీ అక్కడి పరిస్థితి ఎప్పటిలాగే ఉంది. ఇక వ్యవసాయ భూముల్లో కూడా విద్యుత్ వైర్లన్నీ కిందికి వేలాడుతూ చేయి ఎత్తితే తగిలే విధంగా భయంకరంగా మారాయి.దీంతో రైతులు తమ భూముల్లోకి వెళ్లాలంటేనే జంకుతున్నారు. అయితే రెండు రోజుల క్రితం రచ్చ సోమయ్యకు చెందిన భూమిలో వరి కోస్తుండగా కిందికి వేలాడుతున్న వైర్లకు అకస్మాత్తుగా వరి కోత యంత్రం తగిలి దగ్ధమైంది.ఆ సమయంలో డ్రైవర్ చాకచక్యంగా ప్రాణాల నుండి తప్పించుకోగలిగారు.ఇలా పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్ల సంగతి కేవలం సోమయ్యదే కాదు. చాలామంది రైతుల పొలాల్లో ఇలాంటివి కనిపిస్తాయి.అధికారులు ఇప్పటికైనా స్పందించి పరిష్కరించాలని వారంతా కోరుతున్నాను.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు అలర్ట్ నేడే చివరి తేదీ, మరి పొడిగింపు ఉంటుందా?

- ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేస్తున్నారా?
- రేపే చివరి తేదీ - సాంకేతికో సమస్యలు
- తీరక తీవ్ర గందరగోళంలో స్థల యజమానులు

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ముఖ్య విజ్ఞప్తి. నేడు(ఏప్రిల్ 30)తో దరఖాస్తు గడువు ముగియనుంది. ఈ గడువును కూడా పెంచబోమని ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సైతం ప్రకటించారు. దీంతో మరొక్క రోజే గడువు ఉండటంతో ఆసక్తి ఉన్న అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా దరఖాస్తులు మాత్రం పరిష్కారం కావడం లేదు. లేఅవుట్లు, పంచాయతీ పరిధిలోని ఖాళీ స్థలాలు, నగర, పురపాలక స్థలాలను క్రమబద్ధీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో అవకాశం ఇవ్వగా స్థల యజమానులకు మాత్రం అప్లై చేసినప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి.


**అన్నీ సమస్యలే**

లేఅవుట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారులకు రూ.25 వేల నుంచి రూ.లక్షల్లో ఫీజు అనేది వస్తుంది. ఈ మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు యజమాని ముందుకు వస్తుండగా ఆ అర్జీలకు రకరకాల కొర్రీలు చూపుతుండటంతో నానా అవస్థలు పడుతున్నారు. అభ్యంతరాలను పరిష్కరించుకోవడానికి కొందరు రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపాలిటీల చుట్టూ కూడా తిరుగుతున్నారు. అయినా వెబ్‌సైట్‌లో ఏదో ఒక కారణంతో దరఖాస్తులు ఆ అధికారులకే వస్తుండటంతో టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం బేజారెత్తిపోతున్నారు.

**ఈ సమస్యలు పరిష్కారం అయితే చాలు**

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులు అన్ని పత్రాలతో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత ఎల్ 1 అధికారికి వెళ్తున్నాయి. ఇక్కడ పరిశీలన, పత్రాలు ఆప్‌లోడ్ చేసిన తర్వాత ఎల్ 2కి వెళ్తున్నాయి. ఎల్ 2లోఫీజుమదింపుజరగాల్సిఉండగావీరిలాగిన్‌లో మళ్లీ ఎల్ 1 పెండింగ్ అని చూపుతున్నాయి. అయితే అన్ని సవ్యంగా ఉన్న దరఖాస్తులు ఫీజు చెల్లించిన వారిలో కొందరికి ఐజీఆర్ఎస్ పెండింగ్ సూచిస్తోంది.

ఫీజు చెల్లించిన తర్వాత ఇరిగేషన్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ నుంచి పత్రాలు తీసుకొచ్చి అప్‌లోడ్ చేయాలంటుంది. అవన్నీ పూర్తయితే మళ్లీ ఎల్ 1 పెండింగ్ వస్తోంది.




ఫీజు కట్టిన దరఖాస్తులు వెబ్‌సైట్‌లో అసలే కనిపించడం లేదు. అవి ఎక్కడ ఉన్నాయనే విషయం కూకడా దరఖాస్తుదారుడికి, లాగిన్ అధికారికి కూడా తెలియడం లేదు. చూస్తే 337 గజాల స్థలం LRS ఫీజు మాత్రం రూ.27 కోట్లు!

ఎల్ ఆర్ ఎస్‌కు కట్టిన డబ్బులు సురక్షితమేనా? అయోమయంలో దరఖాస్తుదారులు



## వారెవ్వా ఆడాళ్లా మజాకా.. వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

**హుజురాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం సిరుసేడు గ్రామంలో మహిళలు ఇందిరమ్మ ఇండ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. అనంతరం రోడ్డు పైనే కూర్చుని తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో కార్లు, భవంతులు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని, ఇందిరమ్మ ఇళ్ళ కోసం నాయకులు డబ్బులు తీసుకొని అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. అసలైన కార్యకర్తలు, ఇళ్లు లేని వారికి ఇళ్లు రాలేదని, ఒక్కో కుటుంబంలో రెండు, మూడు ఇళ్లు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కష్టపడ్డాం అని, ఇప్పుడు కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ తమదే అని భావిస్తూ పార్టీని మొత్తం నాశనం చేస్తున్నారని, ఇలా చేస్తే మళ్లీ అధికారంలోకి రావడం కష్టమేనని అన్నారు. ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి పార్టీ తరపున పోరాడి తెచ్చుకుంటే ఇప్పుడు కొంత మంది నాయకులు పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించకుండా డబ్బులు తీసుకొని ఇళ్లు కేటాయిస్తే ఎలా అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా నాయకులు అర్హులను గుర్తించి ఇల్లు కేటాయింపులు జరపాలని వారు కోరారు. పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వారి నిరసనను బంద్ చేయించి పరిస్థితిని శాంతింపజేశారు. కాగా మహిళలు తమ నిరసనలో భాగంగా నీళ్ళ ట్యాంక్ ఎక్కడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## రోడ్డు ప్రమాదాల గూర్చి, సైబర్ మోసాల గూర్చి అవగాహన ఉండాలి

- సురేష్ గౌడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్-ఖిల్లా ఘనపూర్
- ఆశ,అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు.




**ఖిల్లా ఘనపూర్ 29(ప్రజాక్షేత్రం):** మీ బ్యాంక్ అకౌంట్ కు లింక్ ఉన్న మొబైల్ సిమ్ ను, అనివార్య కారణాలవల్ల వాడకపోవడంతో, ఆ సిమ్ ను డిఆక్టివేట్ చేయకపోవడం తో, తమ అకౌంట్లో డబ్బులు పోగొట్టు కుంటున్నారని ఇలాంటి విషయాలపై అప్రమత్తంగా ఉండాలని ఖిల్లా ఘనపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మండల ప్రజలకు కొన్ని సూచనలు, సలహాలు చేశారు. మన ఆశా, అత్యాశలే, సైబర్ నేరాగాళ్ల ఆయుధాలు అని అన్నారు. చిన్న ఫోన్ కు, చిన్న టిఫిన్ బాక్స్, పెద్ద ఫోన్ కు పెద్ద టిఫన్ బాక్స్ ఇస్తామంటూ, బ్యాటరీ లేకున్నా, స్క్రీన్ పగిలిపోయిన తీసుకుంటామంటు సైబల్ నేరగాళ్లు ఆశ చూపి, ఫోన్లోని వ్యక్తిగత డేటా సేకరించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని ఇలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అన్నారు. రోడ్డు ప్రయాణం లేకుండా మనిషి మనగడ లేదు. ప్రతి మనిషి ఉదయం లేచిన నుండిరాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరికి రోడ్డుతో పని లేనిదే జీవనం లేదు. మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని, మైనర్ పిల్లలు వాహనాలతో డ్రైవ్ చేస్తున్నట్లు పట్టుబడితే, వారి తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఒకరి నిర్లక్ష్యంఒకరి శాపంగా మారకూడదని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించండి. డ్రైవింగ్ చేసేటప్పుడు టు వీలర్ తలకు హెల్మెట్ పెట్టుకోకపోవడం, ఫోర్ వీలర్ అయితే సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఓవర్ చెక్ చేసే సమయంలో 10 సెకండ్లు కూడా ఆగలేకపోతున్నాం. తర్వాత తప్పిపోయి ఏదైనా జరిగి యాక్సిడెంట్ అయితే, ఆస్పత్రిలో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సం,,కూడా కోలుకోలేని పరిస్థితి ఉంటుంది. కానీ కొన్ని సెకన్లు గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలకు దారితీస్తుందో.. ఒక్కసారి ఆలోచించండి. మందుకు వెళ్లేవారు వెళ్ళని, వెనకాల హాయిగా సురక్షితంగా వెళ్ళిపో. సరైన వేగం, సరైన దిశలో, ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు, తలకు హెల్మెట్ తప్పక ధరించండి. కార్ డ్రైవ్ చేసేటప్పుడు సీటు బెల్ట్ తప్పక పెట్టుకోండి. తమ వాహనాలను నియంత్రణలో ఉంచుకొని, సురక్షితంగా గమ్యాన్ని చేరుకోండి. ఇంటిదగ్గర మీకోసం, మీయొక్క కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఎదురుచూస్తూ ఉంటారని మర్చిపోవద్దు. పండుగలకు, ఫ్యామిలీ ని, వదిలేసి, రోడ్డుమీద ఉన్నామంటే, ఎండ, వానలను, లెక్కచేయకుండా అన్ని రకాల వాతావరణ పరిస్థితులలో రాత్రనక, పగలనగ, విధులు నిర్వహించవలసి ఉంటుంది, కాబట్టి ఎక్కడైనా పోలీస్ తనిఖీల్లో వాహనదారులు, సహకరించాలి అని ఖిల్లా ఘనపూర్ సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ సురేష్‌గౌడ్ వాహనదారులను హెచ్చరించారు.



## ధాన్యం కొనుగోలు సెంటర్ల ప్రారంబలా మిద ఉన్న శ్రద్ధ వాటి నిర్వహణ పైన ఎందుకు లేదు

**బసిరెడ్డి సంతోష్ రెడ్డి బిఎస్పి పార్టీ నియోజకర్గ ఇన్చార్జి**

**దేవరకద్ర ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** వివిధ నిబంధనలతో రైతుల వడ్ల కొనుగోలు కళ్ళల్లో వడ్లు పోసుకొని ఎండపెట్టడానికి తూర్పపట్టడనికి కూలీలుగా మారినా రైతులు వచ్చేదాని కన్న కూలీలకు ఇచ్చేది ఎక్కువైతుంది బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బసిరెడ్డి సంతోష్ రెడ్డి అన్నారు. కన్నీరు పెట్టుకుంటున్న రైతు, తూర్పు పడితేనే కొనుగోలు చేస్తామన్న అధికారులు ఇలా ఎర్రటి ఎండలో గాలి వచ్చేదెప్పుడు ఇచ్చిన తూర్పు మిషన్ తో, ఎన్ని రోజుల కళ్ళలలో వేచి ఉండాలి సంచులు ఇవ్వరు, అధికారులు రారు, వడ్ల ఖరీదు కొనుగోలు జరగదు అధికారులు పాలకులు ఒకరి మీద ఒకరు చెప్తూ కాలయాపన చేస్తున్న పరిస్థితి దేవరకద్ర ఎమ్మెల్యే మండలాల వారీగా, సమీక్ష జరిపి కొనుగోలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి 40 శాతం కొనుగోలు అయిపోయాక, ఇప్పుడేంది నిబంధన ఒకవైపు వాతావరణం లో మార్పులు వస్తున్నాయి వడ్ల పైన కప్పు తర్పిన్ కవర్లకు సరిపోతున్న బోనస్ బలగం అధికారం ఉన్నవాడికే సింగిల్ విండో సహకారం, పెద్ద రైతులకే పలుకుబడి ఉంటేనే కొనుగోలు సంచులు రైతుల పంట కొనుగోలు విషయాల్లో రాజకీయాలు ఆపెయ్యాలి అని మండిపడ్డారు. కొనుగోలు సెంటర్ లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి ఓపెనింగ్ రోజు ఉన్న టెంట్‌లు ఇప్పుడెందుకు లేవో వెంటనే కల్లాల లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలీ. ఆంక్షలను ఎత్తివేయాలి లేదంటే రైతన్నల గురించి ధర్నా కార్యక్రమాలను నిర్వహిస్తాం అని దేవరకద్ర బిఎస్పి పార్టీ ఇంచార్జి బసిరెడ్డి సంతోష్ అన్నారు.

## భూ భారతి వల్ల రైతుల సమస్యలన్నీ తీరిపోతాయి...




**చివ్వేంల,ఏప్రిల్29(ప్రజాక్షేత్రం):** భూ భారతి వల్ల రైతుల సమస్యలన్నీ తీరిపోతాయి...జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ అన్నారు. మంగళవారం చివ్వెంల మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ గీతం ఆలపించిన పిమ్మట సభను ప్రారంభించారు. సభ అధ్యక్షు తాసిల్దార్ కృష్ణయ్య భూభారతి చట్టం పి పి టి ని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుకు రైతు కుటుంబానికి భూమె ఆధారమని అట్టి భూమి వివరాలు పట్టా పుస్తకంలో నమోదు సరిగా లేకపోవడం ధరణి వల్ల రైతులు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టం భూభారతి వల్ల రైతుల సమస్యలన్నీ తీరిపోతాయని అన్నారు. గ్రామాలలో విఆర్వో వ్యవస్థ లేకపోవడం వలన రైతులు చాలా ఇబ్బంది పడాల్సి వచ్చిందని, త్వరలోనే గ్రామ పరిపాలన అధికారులను అన్ని పంచాయతీలకు నియామకం కానున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో సాదాబై నామాలు, భూముల రెగ్యులేషన్ కాలేదని కానీ ఇప్పుడు ఆ ప్రక్రియకు భూభారతిలో అవకాశం ఉందని తెలిపారు. ధరణిలో మార్పులు చేర్పులకు అవకాశం ఉండేది కాదని భూభారతిలో అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పిల్ వ్యవస్థ ఉందని ఎమ్మార్వో వద్ద కాకుంటే ఆర్డీవో స్థాయిలో అప్పిలికు వెళ్లవచ్చు అని, ప్రతి వ్యక్తికి ఆధార్ ఉన్నట్టుగానే ప్రతి భూమికి భూదార్ కార్డుల జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు కింద 4 మండలాలు ఎంపిక చేసి భూభారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం జరుగుతుందని, త్వరలోనే జిల్లా కో మండలాన్ని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టి భూ సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, అనంతరం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రెవెన్యూ కమిటీల ద్వారా దరఖాస్తులు స్వీకరించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని. భూభారతి చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పూర్తిగా అవగాహన పరచడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం రైతులు అడిగిన సమస్యలకు జిల్లా కలెక్టర్ తేజస్ జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు వివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న నాయక్, మండల ప్రత్యేక అధికారి జగదీశ్ రెడ్డి,ఎంపీడీవో సంతోష్ కుమార్,ఏవో వెంకటేశ్వర్లు,డిప్యూటీ తాసిల్దార్,ఆర్ఐ శ్రావణి,శ్రీను, రెవెన్యూ సిబ్బంది రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేరు రాకపోవడంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం


- కాంగ్రెస్ నాయకులకు 20,000 ఇచ్చిన భయ్యా కనకయ్య ఆవేదన
- తుంగతుర్తి మండలంలో పలు గ్రామాల్లో ఇదే తంతు
- ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపై జిల్లా కలెక్టర్ విచారణ జరపాలి

**తుంగతుర్తి, ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల ప్రయోజనార్ధము ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని పథకం ప్రవేశపెట్టగా ఒకపక్క అధికారుల నిర్లక్ష్యం, మరొక ప్రక్క ఇందిరమ్మ కమిటీల నాయకుల అవినీతి తీరుతో, లిస్టులో పేరు నమోదు కాకపోవడంతో గ్రామాల్లోని అమాయక ప్రజలు మోసపోయి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వెలుగు పల్లి గ్రామానికి చెందిన భయ్యా కనకయ్య, తండ్రి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాదా, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు ముందస్తుగా ఇందిరమ్మ ఇల్లు పెట్టుకుందామని అడగగా, డబ్బులు ఇస్తేనే ఇస్తామని తెలుపగా కమిటీలోని ఓ నాయకునికి మొదటి దఫలో రూ.20,000 ఇచ్చి లిస్టులో పేరు లేకపోవడంతో మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై మనస్థాపానికి గురై గ్రామంలోని నీటి ట్యాంకు నెక్కి దూకి ఆత్మహత్య చేసుకుంటానికి ప్రయత్నించగా గ్రామస్తులు చూసి పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి అతనిని బతిమిలాడి, పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. పేద ప్రజలకు ఇల్లు వస్తాయి అని ఇందిరమ్మ రాజ్యములో ప్రజలు నమ్ముతుండగా, కమిటీల పేరుతో దోచిన కాడికి దోచుకుందామని నాయకులు గ్రామాల్లో తయారు కావడం గమనార్వం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి అర్హులైన పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని ప్రజలు, వివిధ పార్టీ నాయకులు కోరుతున్నారు .



## తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ముగ్గురు ఐపీఎస్‌లు

**భూదాన్ భూముల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది.**



**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** భూదాన్ భూముల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకున్నది. ముగ్గురు కీలక ఐపీఎస్ అధికారులు మంగళవారం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 27 మంది అధికారులకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పెట్టాలని మొన్న సింగిల్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా సింగిల్ బెంచ్ తీర్పుపై ముగ్గురు ఐపీఎస్ అధికారులు మహేశ్ భగవత్, సౌమ్యామిశ్రా లు హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. ఇదిలా ఉండగా.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాల భూదాన్ భూమి ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఇందులో అక్రమాలు జరిగాయని ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతివాదులుగా ప్రభుత్వంతోపాటు పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. విచారణ అనంతరం ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. అయితే తాజాగా ముగ్గురు ఐపీఎస్‌లు హైకోర్టును ఆశ్రయించడం హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు ఈ అంశంలో పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈడీ అధికారులు సైతం దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

**ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** తెలంగాణ లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా జస్టిస్ జగ్జీవన్ కుమార్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, షబ్బీర్ అలీ, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. కాగా లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, ఉప లోకాయుక్తగా జస్టిస్ జగ్జీవన్ కుమార్ ఆయా పదవుల్లో ఐదేండ్ల పాటు కొనసాగనున్నారు.



## రంగరాజన్ పై వీర రాఘవ రెడ్డి సంచలన ఆరోపణలు !

**మొయినాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్ పై వీర రాఘవ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అర్చకులు రంగరాజన్ ఇంటికి వెళ్లినప్పుడు చేయకూడని పని చేస్తూ కనిపించారని బాంబు పేల్చారు. ఆ దృశ్యాలను కెమెరాలో రికార్డు చేశామన్నారు. దాన్ని లాక్కునేందుకు రంగరాజన్ మాపై దాడి చేసే యత్నం చేశారని ఆగ్రహించారు. ధర్మస్థాపనకు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొనేందుకు సిద్ధం సవాల్ విసిరారు వీర రాఘవరెడ్డి. ఇక అటు పహల్గామ్ ఉగ్రదాడిపై రామరాజ్యం వీరరాఘవరెడ్డి రియాక్టు అయ్యారు. ఫ్యాంట్లు ఇప్పి మరీ హిందువులను చంపేశారని ఆరోపణలు చేశారు. ఇలాంటి దాడులను ఎదుర్కొనేందుకు ప్రతి ఊరిలో ఆలయ అర్చకులు ఓ సైనికుడిని తయారు చేసుకోవాలని పేర్కొన్నారు. 27 వేల మంది సైన్యాన్ని సిద్ధం చేసుకుంటే మన ఆలయాలు, ఆలయ భూములను కాపాడుకోవచ్చు అన్నారు వీరరాఘవరెడ్డి. ఇది ఇలా ఉండగా.... చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకులు రంగరాజన్ పైన వీర రాఘవరెడ్డి మనుషులు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన మూడు నెలల కిందట జరిగింది. అప్పుడు.. రంగరాజన్ కోసం... సీఎం రేవంత్ రెడ్డి అలాగే గులాబీ పార్టీ నేతలు కూడా రంగంలోకి దిగారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేశారు పోలీసులు.




## గ్రామాలలో విచారణ తర్వాతే వారసత్వ భూమి పట్టా మార్పిడి.

**కొండాపూర్ తాసిల్దార్ బి.అశోక్**

**కొండాపూర్,ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం):**వారసత్వ పట్టా మార్పిడి (పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న వారి గ్రామాలలోకి వెళ్లి గ్రామస్తుల సమక్షంలో తాసిల్దార్ అశోక్ విచారణ చేశారు.ప్రజలు నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. మంగళవారం కొండాపూర్,మన్సాన్పల్లి,గంగారం, సిహెచ్ కోనాపూర్,మల్లేపల్లి గ్రామాలలోని వారసత్వ పట్టా మార్పిడి( పౌతి) కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు వారి గ్రామాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి విచారణ అనంతరం నోటీసులు అందజేశారు.వారం రోజుల తర్వాత పట్టా మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఎలాంటి అభ్యంతరాలు రాకుండా ఉంటే పట్టా మార్పిడి (పౌతి) చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు దారుని కుటుంబ సభ్యులు కానీ వారసత్వం నుండి ఇలాంటి అభ్యంతరాలు వచ్చినా రిజిస్ట్రేషన్ తిరస్కరించబడుతుందని తాసిల్దార్ అశోక్ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని భూ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.ప్రధానంగా రైతులు రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ప్రక్రియ జరుగుతుందన్నారు.



## పహల్గాం ఉగ్రదాడికి నిరసగా పెద్దపల్లి బంద్..

**పెద్దపల్లి ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి వ్యతిరేకంగా పెద్దపల్లిలో బంద్ నిర్వహిస్తున్నారు. ఉగ్రదాడిలో చనిపోయిన మృతుల ఆత్మకు శాంతిచేకూరాలని కోరూతూ పెద్దపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పట్టణంలో వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్నారు. ఒక్క షాపు కూడా తెరచుకోకపోవడంతో వీధులన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి. పెద్దపల్లి కూరగాయల మార్కెట్ జెండా చౌరస్తా కామన్ రోడ్‌లో బంద్ సంపూర్ణంగా జరుగుతోంది.






## వ్యవస్థాపకులు ఎప్పుడూ పదవీ విరమణ చేయరు

- **వారు పెద్దగా కలలు కంటున్నారు మరియు ముందుకు నెట్టారు!**
- **సిఐఐ విశాఖపట్నం చైర్మన్ డివిఎస్ నారాయణ రాజు చెప్పారు**

**విశాఖపట్నం,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**సిఐఐ సెల్ 28 మరియు 29 ఏప్రిల్ 2025 న విశాఖపట్నంలోని వ్యవస్థాపకుల కోసం 2 రోజుల వ్యాపార పరివర్తన వర్క్‌షాప్‌ను నిర్వహించింది, ఇది తమ వ్యాపారాలను స్కేల్ చేయడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు నెట్‌వర్క్‌లతో సూక్ష్మ వ్యవస్థాపకులను సన్నద్ధం చేసి, కార్పొరేట్ సరఫరా గొలుసులలో భాగం కావడానికి ఉద్దేశించిన లక్ష్యంతో. CII సభ్యుల సరఫరా గొలుసు, పరిశ్రమ సంఘాలు మరియు ప్రభుత్వ సంస్థల నుండి సుమారు 50 మంది పాల్గొనేవారిని జాగ్రత్తగా ఎంపిక చేశారు, నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా, తయారీకి ₹ 50 లక్షల నుండి ₹ 10 కోట్ల వార్షిక టర్నోవర్, వాణిజ్యం మరియు సేవలకు ₹ 2 కోట్ల నుండి ₹ 10 కోట్లు, మరియు కనీసం ఐదుగురు ఉద్యోగులు, ఈ కార్యక్రమం వృద్ధికి సిద్ధంగా ఉన్న వ్యాపారాలను చేరుకోవడానికి.

భారతీయ ప్రధాన మంత్రి సమక్షంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రారంభించిన CII సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ లైవ్‌లిషింగ్ (CII CEL), అట్టడుగు వర్గాలలో సూక్ష్మ వ్యవస్థాపనను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగాన్ని పరిష్కరించడంపై దృష్టి పెడుతుంది.

# పరిశ్రమలతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు




**మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మోమినిపేట్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):** పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం వికారాబాద్ నియోజకవర్గం, మోమిన్ పేట మండలం, ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా రూ.44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో రూ.5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి, 25 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పడినట్లయితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, ప్రభుత్వం వారిని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపుతో పాటు సబ్సిడీ ప్రోత్సాహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు.


**జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను : స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ఈ**

సందర్భంగా తెలంగాణ శాసన సభాపతి, స్థానిక శాసన సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేలఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే మన ప్రాంతానికి చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రూ.1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు మరింత ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రూ.600 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తూ గత పది సంవత్సరాలలో లేని అభివృద్ధిని చేస్తుందని స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుంచి లక్ష 50 వేల మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ కవిత, తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ యాదవ్ లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, శిరజోద్దీన్, సుభాష్ గౌడ్, ఎజాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికి ఏఐ ఎసరు ?

- **అలాంటి భయాలు వద్దంటున్న నిపుణులు**
- **మనుషులు మాత్రమే చేసే పనులూ ఉంటాయని భరోసా**

న్యూఢిల్లీ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం): ప్రతి పదిహేను రోజులకు ఒకసారి ఎక్స్, రెడిట్‌లో ఓ క్లిప్పింగ్ వైరల్ అవుతోంది. ఇది '60 మినిట్స్' అనే టీవీ షో నుండి వచ్చిన క్లిప్. అందులో ధ్యాన ముద్రలో ఉన్న రిక్ రూబిన్ ఓ రుషి మాదిరిగా కాళ్లు చాపుకొని కూర్చొని కొన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంటాడు. ఆయన ఓ సంగీత సృష్టికర్త. పరిశ్రమలో ఆయనకు ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. మీరు వాయిద్యాలు వాయిస్తారా, సౌండ్ బోర్డుపై ఎలా పనిచేయాలో తెలుసా అని రూబిన్‌ను అడుగుతారు. దానికి ఆయన లేదు అని సమాధానం చెబుతారు. తనకు సాంకేతిక సామర్థ్యం లేదని, సంగీతమే తెలియదని అంటారు. ఈ క్లిప్పింగ్ ఇటీవలి కాలంలో బాగా వైరల్ అవుతోంది. ఎందుకంటే ఛాట్‌జీపీటీ, జెమిని వంటి ఏఐ సాధనాల గురించి ఆలోచిస్తున్న ప్రజలు సాంకేతిక నైపుణ్యం గురించి పట్టించుకోవడం లేదు. కావాల్సిన అన్ని సాంకేతికతలనూ కృత్రిమ మేధే అందిస్తోంది. ఉదాహరణకు ఇప్పటికే అది ఎన్నో కోడింగ్స్ చేసింది. సుమారు 30 శాతం కోడ్‌ను రాసేసింది. ఏఐ సాధనాలు గ్రాఫిక్ డిజైనింగ్, మీడియా ప్రొడక్షన్, బిజినెస్ రైటింగ్‌కమ్యూనికేషన్స్, కన్సల్టింగ్‌డేటా అనాలసిస్ వంటి పరిశ్రమలలో అనేక ముఖ్యమైన పనులు చేస్తున్నాయి. జావాలో కోడింగ్ సామర్థ్యం వంటి సాంకేతిక నిపుణత ఇప్పటికే చౌకగా, అందరికీ అందుబాటులో ఉన్నప్పుడు ఆ నైపుణ్యం అవసరమైన చోట మనుషులకు ఉద్యోగాలు ఇవ్వాల్సిన అవసరం ఏముంటుంది? ఇదే ప్రశ్న చాలా మందిని వేధిస్తోంది. కానీ ఈ ప్రశ్నకు ఒకే ఒక సమాధానం ఉంది...అదే అనుభవాన్ని ఆస్వాదించడం. అయితే కొన్ని పరిశ్రమలలో మాత్రమే ఈ ఆస్వాదన అవసరం. మిగిలిన వాటిలో దానితో పనే లేదు. జీతాల డేటాతో స్ప్రెడ్‌షీట్ తయారు చేసే హెచ్ఆర్ ఉద్యోగికి ఆ అభిరుచి, ఆస్వాదన అవసరం ఏముంటుందని కొందరి ప్రశ్న. పైగా ఈ అభిరుచి, ఆస్వాదన కోసం ఏదైనా సంస్థకు వేలాది మంది ఉద్యోగుల అవసరం లేదు. కేవలం పది మందితో ఆ పనిని ముగించవచ్చు. ఆపిల్‌లో స్టీవ్ జాబ్స్ తరహాలో ఒకే ఒక వ్యక్తితో కూడా పని చేయవచ్చు. మరో మాటలో చెప్పాలంటే ఏఐ సాధనాలకు 130 ఐక్యూ ఉన్నప్పుడు అవి మనుషుల కంటే మెరుగైన పనులు చేయగలవు. ఆందోళన కలిగించే విషయమేమంటే మనుషులు మాత్రమే చేయగలిగిన పనులలో కూడా ఇప్పుడు ఏఐ ప్రవేశిస్తోంది. ఇప్పుడు డ్రైవర్ అవసరమే లేని కార్లు రోడ్లపైకి వచ్చాయి. గూగుల్‌కు చెందిన క్యాబ్ సర్వీస్ 'వేమో' ఇప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో ప్రతి నెలా పది లక్షల డ్రైవర్ లెస్ రైడ్లు చేస్తోంది. ఇదంతా చూస్తుంటే భవిష్యత్తులో నిరుద్యోగ సమస్య తీవ్రరూపం దాలుస్తుందా అనే ప్రశ్న ఉదయిస్తోంది. అయితే ఇక్కడ ఊరట కలిగించే విషయం కూడా ఉంది. ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాధిని కల్పించే ఉద్యోగాలు ఇప్పటికీ ఉన్నాయి. కోవిడ్ మహమ్మారి ఎంత నష్టాన్ని కలిగించినప్పటికీ అది ప్రపంచం గురించి అనేక సత్యాలను బయటపెట్టింది. అనేక దేశాలలో లాక్‌డౌన్‌లు ప్రకటించినప్పుడు కార్యాలయ ఉద్యోగులు విధులకు హాజరు కాలేదు. అయినప్పటికీ వారు తమ పనులు ఆపలేదు. ప్రజలు పెద్ద సంఖ్యలో పనులు మానేసినప్పటికీ ప్రపంచం ఏమీ ఆగిపోదు. అది మామూలుగానే తన పని తాను చేసుకుపోతుంటుంది. అంటే ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రకంగా జీవనాధారం ఉంటూనే ఉంటుంది. ఉద్యోగాలను సృష్టించింది మానవులే. ప్రభుత్వ రంగమైనా లేక ప్రైవేటు రంగమైనా ఉద్యోగాలను సంపద పున్ణపంపిణీకి పాలకులు ఉపయోగిస్తుంటారు. ఇప్పుడు ఉన్న ఉద్యోగాలలో చాలా వరకూ పని లేదా ఉత్పాదకతకు సంబంధించినవి కావు. అందువల్ల వీటిని ఏఐ సాధనాలు ఎలా చేస్తాయన్న ప్రశ్న తలెత్తుతోంది. కాబట్టి మనుషులు మాత్రమే చేసే ఉద్యోగాలు కచ్చితంగా ఉంటాయి. ఒకవేళ ఉద్యోగాలను ఏఐ భర్తీ చేస్తే మనుషులు మరిన్ని కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు. ఏఐ ఉన్నా లేకున్నా మనుషులకు మాత్రం పని ఉంటూనే ఉంటుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



## నూతన మేయర్ విశాఖను ప్రగతి పథంలో పరుగులు పెట్టించాలి!

**తూర్పు టీడీపి యువ నాయకుడు నరేంద్ర.**

**విశాఖపట్నం,తూర్పు,ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**విశాఖ మహా నగరానికి నూతనంగా ఎన్నికైన మేయర్ పీలా శ్రీనివాస రావు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిమతానికి అనుగుణంగా విశాఖపట్నాన్ని ప్రగతి పథంలో పరుగులు పెట్టించాలని విశాఖ పట్నం తూర్పు నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు చిన్నపిల్లి నరేంద్ర రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ను ఆయన బుధవారం కలిసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక రంగానికి జీవనాడి వంటి విశాఖ నగరాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారని, ఇటువంటి కీలక తరుణంలో విశాఖ నగరానికి నూతన మేయర్ గా ఎన్నికవడం ఒక మంచి అవకాశం అని అన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకుని విశాఖ నగర ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసేలా మంచి పరిపాలన అందించి నగర అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ఆయన కోరారు.



ముఖ్యమంత్రి కృషితో రానున్న రోజుల్లో గూగుల్, టీసీఎస్ వంటి అత్యున్నత ఐటీ సంస్థలు విశాఖనగరంలో కొలువు దీర నున్నాయని, వాటి స్థాపనకు, తద్వారా నగర యువత ఉపాధి అవకాశాలు మెరుగు పడేందుకు జీవీఎంసీ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని ఆయన నూతన మేయర్ ను కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రయాణికులకు బిగ్ అలర్ట్..

**హైదరాబాద్ ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ప్రయాణికులకు బిగ్ అలర్ట్. ఆర్టీసీ కార్మికులు నిరవధిక సమ్మెకు రెడీ అవుతున్నారు. మే 7వ తేదీ నుంచి ఆర్టీసీ కార్మికుల నిరవధిక సమ్మె జరగనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలో మీ ఆరవ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు బంద్ కానున్నట్లు తెలుస్తోంది. ఆర్టీసీ పరిరక్షణ అలాగే విలీన ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ... ఆర్టీసీ కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు సమాచారం అందుతుంది. ఈ మేరకు ఈ నెల ప్రారంభంలోనే ఈ విషయాన్ని ప్రకటించారు ఆర్టీసీ ఉద్యోగులు. ఆ సందర్భంగా... ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న కూడా.. తమ సమస్యలను తెరపైకి తీసుకువచ్చారు. ఆయన ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్ ఆఫీస్ కు వెళ్లి 21 డిమాండ్లతో కూడిన లేఖను కమిషనర్ కు అందించారు. ఎన్నిసార్లు సమ్మె నోటీసు ఇచ్చినా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పందించడం లేదని, అటు ఆర్టీసీ యాజమాన్యం అలాగే వ్యవహరిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయాలని... ఆర్టీసీలో యూనియన్లను అనుమతించి ఎన్నికలు నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల మే ఏడో తేదీన సమ్మెకు వెళ్తామని హెచ్చరిస్తున్నారు.





# పచ్చి మామిడితో బోలెడు లాభాలు?

వేసవి వచ్చిందంటే అందరికీ గుర్తొచ్చేది మామిడి.. పిల్లల నుంచి పెద్దలవరకూ అందరికీ ఇష్టమైన మామిడితో రుచి మాత్రమే కాదు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని నిపుణులు అంటున్నారు. పచ్చి మామిడిలో విటమిన్ సి, విటమిన్ ఏ, బికాం ప్లెక్స్, ఫైబర్, కాల్షియం, పొటాషియం, మాంగనీస్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. ఇందులోని నాచురల్ యాసిడ్‌ల వల్ల దీనికి ప్రత్యేకమైన రుచి వస్తుంది, అదే యాసిడ్‌లు శరీరాన్ని పలు విధాలుగా శక్తివంతం చేస్తాయి.

**పచ్చి మామిడి ప్రయోజనాలు**

పచ్చి మామిడిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలోని తెల్ల రక్తకణాల ఉత్పత్తిని మెరుగుపరచి రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇది గాయాలను నయం చేయటంలో, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుంది.

**జీర్ణవ్యవస్థకు మేలు**

పచ్చి మామిడిలో ఫైబర్, పెక్టిన్ అనే సహజ పదార్థాలు అధికంగా ఉండటం వల్ల పేగుల పనితీరును మెరుగుపరుస్తాయి. మలబద్ధకం, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలకు ఇది స్వభావసిద్ధమైన పరిష్కారంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ కొద్ది మోతాదులో పచ్చి మామిడిని తీసుకుంటే జీర్ణక్రియ చక్కబడి, ఆహారం పూర్తిగా జీర్ణమవుతుంది. వేసవి తీవ్రత పెరిగే సమయంలో శరీరం లోపల వేడి పెరగడం, డీహైడ్రేషన్ కావడం సహజం. పచ్చి మామిడిలో ఉండే సహజ ఎలక్ట్రోలైట్లు ముఖ్యంగా సోడియం, పొటాషియం శరీరంలోని నీటి శాతాన్ని సమతుల్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. వేసవి మంట కారణంగా వచ్చే తలనొప్పులు, విరేచనాలు వంటి సమస్యలు తగ్గుతాయి.

**గుండె ఆరోగ్యానికి మేలు**

పొటాషియం శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడుతుంది. ఇది రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. పచ్చి మామిడిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండెను రక్షించడంలో సహాయపడతాయి.

**బరువు తగ్గించడంలో సహాయం**

పచ్చి మామిడిలో కేలరీలు తక్కువగా ఉండటంతో పాటు కొవ్వు కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఇది డైట్‌లో భాగంగా తీసుకోవచ్చు. జీర్ణక్రియ మెరుగవ్వడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగే ప్రక్రియ వేగవంతమవుతుంది.

## పెన్షనర్లకు.. మొండి చెయ్యి?

# లబ్ధిదారులు లబోదిబో

- పెన్షన్ పెంచుతామని ఎన్నికల్లో హామీ
- ఇప్పుడు పెంచకుండా దాటవేత వైఖరి
- 43,96,667 మంది లబ్ధిదారులు లబోదిబో
- ప్రస్తుతం సాధారణ పింఛన్ నెలకు 2,016
- దివ్యాంగుల నెలవారీ పింఛన్ రూ.4,016
- ప్రతి నెలా పింఛన్ ఖర్చు రూ.988 కోట్లు
- పెంచితే అదనపు కలిపి రూ.1859 కోట్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం):**

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్ దారులకు ఇచ్చే మొత్తాన్ని పెంచుతామని పీఠమెక్కిన కాంగ్రెస్ సర్కార్ ఏడాదిన్నర అవుతున్నా ఆ ఊసే ఎత్తడం లేదు. అయితే కొత్తవారికి మంజూరు చేసేందుకు వీలుగా దరఖాస్తులు సమర్పించేందుకు మాత్రం అవకాశం కల్పించారు. ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం పాత వారికి పింఛన్ మొత్తాన్ని పెంచకుండా, కొత్తవారికి మంజూరు చేయకుండా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులను కాంగ్రెస్ సర్కార్ సతాయిస్తున్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**సామాజిక పెన్షనర్లు 43,96,667 మంది**

తెలంగాణలో ప్రస్తుతం 43,96,667 మంది ప్రతి నెలా పింఛన్లు తీసుకుంటున్నారు. వీరికి పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) ప్రతి నెలా రూ.988 కోట్ల వరకు వివిధ వర్గాల వారీగా పెన్షన్లు మంజూరు చేస్తున్నది. సెర్ఫ్ లెక్కల ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో వృద్ధులు 15,98,729 మంది, వితంతువులు 15,60,707 మంది, బీడీ కార్మికులు 4,24,585 మంది, ఒంటరి మహిళలు 1,42,394 మంది, గీత కార్మికులు 65,307, చేనేత కార్మికులు 37,145 మంది, హెచ్ఐవీ బాధితులు 35,998 మందితో పాటు దివ్యాంగులు 5,03,613 మంది లబ్ధి పొందుతున్నారు. పోస్టాఫీసులు, బ్యాంకు ఖాతాల ద్వారా పెన్షనర్లకు ప్రతి నెలా వేయి కోట్ల వరకు అందచేస్తున్నారు. దివ్యాంగులకు ప్రతి నెలా రూ.4,016 ఇస్తుండగా మిగతా పింఛన్ దారులకు మాత్రం రూ.2,016 చెల్లిస్తున్నారు.

**రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఏటా 881 కోట్లు**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాక ముందు పది జిల్లాల పరిధిలో రూ.881 కోట్లు ప్రతి ఏడాది పంపిణీ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 24.21 లక్షల మంది లబ్ధిదారులకు 2014 సంవత్సరంలో రూ.3,350 ఖర్చు చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014 నవంబర్ నెల నుంచి 2022 జనవరి నెల వరకు రూ.45,882 కోట్లు పంపిణీ చేశారు.

**పెన్షన్లు పెంచుతామన్న కాంగ్రెస్**

తాము అధికారంలోకి వస్తే సాధారణ పింఛన్ మొత్తం (ప్రతి నెలా) రూ.2,016 నుంచి రూ.4వేలకు పెంచుతామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. అదే విధంగా దివ్యాంగుల పింఛన్ రూ.4,016 నుంచి రూ.6 వేలకు పెంచుతామని వేదికల మీద ప్రకటించారు. కాంగ్రెస్ గెలుపొంది, 2023 డిసెంబర్ నెలలో అధికారంలోకి రావడంతో పింఛన్ దారులు ఆనందపడ్డారు. తమకు ఇచ్చే పింఛన్ మొత్తం పెరుగుతుందని ఆశపడ్డారు. ఆ మరుసటి సంవత్సరం (2024) జరిగిన పార్లమెంటు ఎన్నికల సమయంలో అయినా పెంచకపోతారా ఎదురు చూశారు. అప్పుడు కూడా ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. ఎప్పుడెప్పుడు పెంచుతారా అని లబ్ధిదారులు కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నారు.

**గ్రామాల్లో నిలదీస్తున్న పెన్షనర్లు**

ఇప్పటికీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో పింఛన్లు ఇంకెప్పుడు పెంచుతారో చెప్పాలని లబ్ధిదారులు నిలదీసినంత పనిచేస్తున్నారు. ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో ఓటు వేసి నిండా మోసపోయామని వారి ముందే వాపోతున్నారు. ఎమ్మెల్యేలు సముదాయించినప్పటికీ వృద్ధ మహిళలు, వికలాంగులు, ఒంటరి మహిళలు విన్పించుకోవడం లేదు. గ్రామాల్లో చోటా మోటా కాంగ్రెస్ నాయకులు కన్పిస్తే దూషిస్తున్నారు.

**బదలాయింపు దరఖాస్తుల సంగతేంటి?**

కుటుంబంలో భర్త లేదా భార్య చనిపోతే ఆ పింఛన్‌ను బతికి ఉన్నవారికి బదలాయిస్తామని ప్రకటించారు. అలాంటివారు కొందారు తమ పేర్లకు బదలాయించాలని దరఖాస్తు చేసుకున్నా వాటిని పరిష్కరించడం లేదని తెలుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్త పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తులు ఆహ్వానించింది. మీ సేవా కేంద్రాలు, మండల కార్యాలయాల్లో 5.20 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులకు ఇంత వరకు మోక్షం లభించలేదు. మంజూరు చేస్తున్నది లేదా తిరస్కరిస్తున్నది కూడా చెప్పకుండా దరఖాస్తుదారులను అయోమయంలో పెట్టారని దరఖాస్తుదారులు వాపోతున్నారు. మంజూరు చేశారా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రజలు మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వీరికి సమాధానం చెప్పలేక అధికారులు అష్టకష్టాలు పడుతున్నారు.

**ఇదీ లెక్క**

రాష్ట్రంలో 38,93,054 మంది సామాజిక పెన్షన్లు అందుకునేవారు ఉన్నారు. వీరికి ఇప్పుడు చెల్లిస్తున్న ప్రకారం ఇవ్వాలంటే రూ.784,83,96,864 అవసరమవుతాయి. అదే పెంచుతామని చెప్పిన దాని ప్రకారం ఏటా రూ.1557,22,16,000 అవుతాయి. వీరికితోడు దివ్యాంగులు 5,03,613 మందికి ఇప్పుడు ఇస్తున్న ప్రకారం రూ.202,25,09,808 ఇవ్వాలి. అదే పెంచినది కూడా కలిపితే.. ఏటా రూ.302,16,78,000 అవుతాయి. మొత్తంగా పాత పద్ధతిని కొనసాగిస్తే ఏటా రూ.987,09,06,672, ఇచ్చిన మాట ప్రకారం పెంచి ఇవ్వాలంటే రూ.1859,38,94,000 అవుతుంది. ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుంటే ఇంత మొత్తంలో సర్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపడుతుందా? అనేది వేచి చూడాలి.

# ‘భూదాన్’పై రంగంలోకి ఈడీ

- క్రయ, విక్రయదారుల లాబీపై ఆరా
- ఉన్నతాధికారుల్లో ప్రకంపనలు భూముల బదలాయింపు
- విషయంలో సహకరించిన అధికారులకు నోటీసులు
- రంగారెడ్డి జిల్లా నాగారం భూదాన్ భూముల వ్యవహారం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాక్షేత్రం):**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారం రెవెన్యూ పరిధిలోని భూదాన్ భూముల వ్యవహారం ఉన్నతాధికారుల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ భూములపై నడుస్తున్న కేసుల్లో ఆర్థిక అంశాలు ఉండటంతో ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. ఉన్నతాధికారులనూ విచారిస్తోంది. ఒకరిద్దరి ఉన్నతాధికారులతో మొదలైన విచారణ.. ప్రస్తుతం పదుల సంఖ్యలో ఉన్నతాధికారులకు నోటీసులు ఇచ్చేందుకు ఈడీ సిద్ధమైనట్టు తెలుస్తోంది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా నాగారం భూముల వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో ఎవరెవరు బయటికి వస్తారనేది ఆసక్తికరంగా మారింది. నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 181లోని 92 ఎకరాలు, 182లోని 10.2 ఎకరాలు కలిపి మొత్తం 102.2 ఎకరాల భూమి వివాదంలో ఉంది. ఇందులో 50 ఎకరాల భూమి తమదేనంటూ భూదాన్ బోర్డు వాదిస్తోంది. వాస్తవానికి ఈ భూమి మొత్తం గతంలో జబర్దస్త్ ఖాన్ పేరుపై ఉంది. అనంతరం ఆయన కుమారుడు నవాబ్ హాజీఖాన్ సర్వే నంబరు 181లోని 50 ఎకరాలను భూదాన్ బోర్డుకు దానం చేశారని బోర్డు వాదన. ఇదిలా ఉండగా 2021లో హాజీఖాన్‌కు తాను వారసురాలినని, 42 ఎకరాలు తనవేనంటూ ఖాదరున్నీసా సక్సేషన్‌కు దరఖాస్తు చేసుకోగా.. రెవెన్యూ అధికారులు ఆమె పేరున భూమిని బదలాయించారు. అయితే క్షేత్రస్థాయిలో రెవెన్యూ అధికారులు మరో రకంగా వ్యవహరించినట్టు తెలిసింది. ఖాదరున్నీసా పేరున భూమిని బదలాయించిన తర్వాత ఓ రియల్ ఎస్టేట్ సంస్థకు విక్రయించారు. దీనిపై ఎన్నికల సమయంలో ఫిర్యాదు రావడంతో అధికారులు విచారణ జరిపి తదుపరి క్రయవిక్రయాలు జరగకుండా ధరణిలో నిషేధిత జాబితాలో చేర్చారు. ఈ వ్యవహారంపై దస్తగిరి షరీఫ్ కోర్టును ఆశ్రయించారు. 17వ అదనపు మెట్రోపాలిటన్ కోర్టు ఆదేశాల మేరకు మహేశ్వరం పోలీసులు అప్పటి తహసీల్దారు, జాయింట్ సబ్ రిజిస్ట్రార్, ఈఐపీఎల్ కన్‌స్ట్రక్షన్ యజమానిపై కేసు నమోదు చేశారు.నాగారంలోని సర్వే నంబర్లు 181, 182లో మిగిలిన 51.22 ఎకరాల భూమి మహ్మద్ అజీజ్‌ఖాన్, ఉన్నీసాబేగం, మున్వార్‌ఖాన్ పేర్లపై రికార్డుల్లో ఉంది. ఈ భూమిని మాణిక్యమ్మ నగర్‌కు చెందిన చంద్రయ్యగౌడ్ మరికొందరు కొనుగోలు చేశారు. విలువైన ఈ భూములపై కన్నేసిన చాంద్రాయణగుట్టకు చెందిన సాహెబ్ జాహేద్ ఖుర్షీఖాన్.. కందుకూరు మండలం మహ్మద్‌గూడకు చెందిన మహ్మద్ ఆసిఫ్ జానీ, చార్మినార్‌కు చెందిన మహ్మద్ హసన్, మహ్మద్ అబ్బాస్, అలీమ్ కలిసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించినట్టు పరిశీలనలో తేలింది. హైదరాబాద్‌లోని శాస్త్రిపురంలో 1976లో చేసుకున్న 63 గజాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌ను అడ్డుపెట్టుకుని 51.22 ఎకరాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ భూమికి సంబంధించి చంద్రయ్యగౌడ్ కోర్టులో కేసు వేశారు. భూమికి సంబంధించిన డాక్యుమెంట్లను నిర్ధారించాలని కోర్టు అప్పట్లో కలెక్టర్‌ను ఆదేశించింది. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి, అసలు పట్టాదారు చంద్రయ్యగౌడ్ అని నిర్ధారించారు. ఆయన ఫిర్యాదుతో నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన నిందితులను అరెస్ట్ చేశారు. కోర్టు ఆదేశాలతో అప్పటి తహసీల్దారుపై కేసు పెట్టిన తర్వాత ఆమెను విజిలెన్స్ అధికారులు విచారించారు. ఈ కేసులో ఫిర్యాదులు అందడంతో ఈడీ విచారణ చేపట్టింది. ఆ సమయంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన అధికారిని విచారణకు పిలిచినట్టు సమాచారం.

**ఉన్నతాధికారులకు నోటీసులిచ్చేందుకు ఈడీ సిద్ధం**

భూదాన్ భూముల క్రయ, విక్రయాల విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులందరినీ విచారించా లని హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దాంతో రంగంలోకి దిగిన ఈడీ.. భూదాన్ భూములు క్రయ, విక్రయాలు జరిగిన సందర్భంలో విధుల్లో ఉన్న ఉన్నతాధి కారులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇప్పుడు రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా భూదాన్ భూ ముల వ్యవహారం సంచలనంగా మారింది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో.. అసంతృప్తి మంటలు!

- గెలిచి ఏడాదిన్నర అవుతున్నా..
- ఇంత వరకూ నియోజకవర్గాల్లో పనుల్లేవు
- నియోజకవర్గ అభివృద్ధి నిధులు సున్నా
- వాటి కోసం మంత్రుల వద్ద దేబిరింపులు
- వాళ్లు కనికరిస్తేనే అంతో కొంతో వెసులుబాటు
- పథకాల అమలు అంతమాత్రంగానే..
- ప్రజల నమ్మకాన్ని చూరగొనేది ఎట్లా?
- తీవ్ర మథనంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, ఏప్రిల్ 29 (ప్రజాక్షేత్రం):**కోట్లు ఖర్చుపెట్టి గెలిచారు! కానీ.. కోటిన్నర పని కూడా నియోజవర్గాల్లో చేయలేదు! పదవిలోకి వచ్చి ఏడాదిన్నర అయింది.. మిగిలింది మూడున్నరేళ్లే. అందులోనూ ఆర్నెళ్లు.. ఎన్నికల ప్రచారానికే సరిపోతుంది. అప్పటిదాకా ఇలాగా పనులేమీ చేయకుండా ఉంటే.. ప్రజలు తమను గ్రామాల్లోకి కూడా రానిచ్చే పరిస్థితులు ఉండవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్ర అంతర్మథనంలో ఉన్నారు. నియెజకవర్గాల్లో కనీస పనులు చేయించలేని తమ స్థితితో ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. కనీసం ఏదైనా రోడ్డో.. లేక చిన్నపాటి పనిని కార్యకర్తలు అడిగుతే కూడా చేయలేని పరిస్థితి ఉందని అంటున్నారు. తన కోసం నిలబడ్డ కార్యకర్తలను కూడా నిలబెట్టుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని కొంత మంది ఎమ్మెల్యేలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2024 జనవరి 9వ తేదీన ప్రతి నియోజకవర్గానికి రూ.10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధిని కేటాయిస్తుందని ప్రకటించారు. ఈ నిధులను సమర్థవంతంగా వినియోగించే బాధ్యతను పూర్వ జిల్లాల ఇంచార్జ్ మంత్రులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 2024 ఫిబ్రవరిలో 119 నియోజకవర్గాలకు కలిపి రూ.1,190 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులలో రూ.2 కోట్లు విద్యా మౌలిక సదుపాయాలకు, తాగునీటికి కోటి. రూ.50 లక్షలు కలెక్టరేట్లు లేదా ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణకు కేటాయించింది. ఎమ్మెల్యేలు చేసిన ప్రతిపాదనలను జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఆమోదిస్తేనే నిధులు విడుదల అవుతాయి. వీటికి ఈ మెలిక పెట్టడంతో ఎమ్మెల్యేలు తమ పనులకు మంత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. నియోజకవర్గ అభివృద్ధి నిధి భారతదేశంలో 1993 నుంచి అమలులో ఉన్నది. ఎంపీలకు ఎంపీ లాడ్స్ కింద ఈ నిధులు విడుదల చేస్తున్నారు. అలాగే దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నియోజవర్గ అభివృద్ధి కోసం కాన్‌స్టెన్సీ డెవలప్‌మెంట్ నిధులు విడుదల చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా పార్టీలతో సంబంధం లేకుండా ఎమ్మెల్యేలు అంతా తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకోవడానికి బీఆరెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ నిధులను ఒక్క నియెజకవర్గానికి ఏడాదికి రూ.5 కోట్లు విడుదల చేస్తామని 2021లో అప్పటి సీఎం కేసీఆర్ బడ్జెట్ పై చర్చ సందర్భంగా ప్రకటించారు. ఈ మేరకు చివరగా 202223లో మొదటి రెండు క్వార్టర్ల కింద నియోజకవర్గానికి రూ.1.50 కోట్ల చొప్పున ఆంగ్లోఇండియన్ ఎమ్మెల్యేతో కలుపుకొని 120 ఎమ్మెల్యేలు, 39 ఎమ్మెల్సీలకు రూ.238.50 కోట్ల నిధులు కేటాయించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులేవి?**

2023 చివరలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత నియోజకవర్గ అభివృద్ది నిధులు విడుదల కాలేదు. దీని స్థానంలో రూ.10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధిని కేటాయించారు. ఇవి 119 మంది ఎమ్మెల్యేలకు మాత్రమే వర్తిస్తాయి. కానీ ఈ నిధుల విడుదలకు పూర్వ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆమోదం ఉండాల్సి రావడంతో ఎమ్మెల్యేల చేతుల్లో నయాపైస ఖర్చు పెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. పైగా మంత్రుల అనుమతి అనే నిబంధనతో విపక్ష పార్టీ ఎమ్మెల్యేలకు ఈ నిధులు అందని ద్రాక్షలాగే అయింది. ఎమ్మెల్సీలకు అడిగే అవకాశం కూడా లేదని రాజకీయ పరిశీలకుడొకరు అన్నారు.

**మంత్రులను దేబిరించాల్సిందే**

ఒక మురికి కాలువకు నిధులు మంజూరు చేయాలన్నా, ఏదైనా గ్రామంలో సీసీ రోడ్డు వేయాలన్నా.. ఎక్కడైనా మంచినీటి కోసం నల్లా లేదా ఒక బోరు వేయాలన్నా మంత్రులను దేబిరించాల్సిందేనని ఒక ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. అదే తమకు సీడీఎఫ్ నిధులుంటే అధికారులతో సమీక్ష ఏర్పాటు చేసుకొని పని చేయించుకుంటాం కదా అని అన్నారు. దేశంలో ఎక్కడైనా సీడీఎఫ్ నిధులు రాజకీయ బేధం లేకుండా ప్రజా ప్రతినిధులందరికీ విడుదల చేస్తారని, కానీ రేవంత్ రెడ్డి విపక్షపార్టీలతో స్వపక్ష ఎమ్మెల్యేలను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బీఆరెస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నంత కాలం రాజకీయాలు చూడకుండా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరికి సీడీఎఫ్ నిధులు కేటాయించారన్నారు. అభివృద్ధి విషయంలో వివక్ష చూపడం కరెక్ట్ కాదని హితవు పలికారు.

**మంత్రి వర్గంలోనే విభేదాలు**

కాంగ్రెస్ పార్టీ మహా సముద్రం. ఇక్కడ ఎవరికి వారే పెద్ద లీడర్. ఒక ఎమ్మెల్యే వెళ్లి మంత్రిని ఫలానా పని చేయమని అడగలేని వాళ్లు కూడా ఉన్నారు. మంత్రి వర్గంలోనే ఈ విభేదాలున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒక సీనియర్ మంత్రి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల చేసే నిధులకు నేరుగా సీఎంను అడిగితే కాస్త ఎక్కువ వస్తాయని బాధితులు చెపితే... ‘నేను సీఎంను అడుగను.. లేఖ రాస్తా.. వస్తే తీసుకోండి... అంతే కానీ నాకంటే జూనియర్ అయిన సీఎంను నేను అడుగడమేమిటి?’ అని అన్నట్లు తెలుస్తోంది. సీనియర్, జూనియర్ అనే విషయాన్ని పక్కన బెడితే రేవంత్ రెడ్డి అవునన్నా కాదన్నా.. ఈ రాష్ట్రానికి సీఎం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కేబినెట్ లో ఉన్న సదరుమంత్రి నేను సీఎంను అడుగను అంటే... ఎమ్మెల్యేల్లో కూడా చాలా మంది సీఎం కంటే.. మంత్రుల కంటే సీనియర్లున్నారు.. అలాంటి వాళ్లు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు విడుదల చేయమని నేరుగా మంత్రులను కలిసి అడుగలేని స్థితి కూడా ఉన్నదని రాజకీయ పరిశీలకుడొకరు అన్నారు.

**పథకాల అమలు అంతంత మాత్రమే**


రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పథకాల అమలు అంతం మాత్రంగానే ఉన్నదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రైతు భరోసా, రుణమాఫీ విషయంలో క్షేత్ర స్థాయిలో విమర్శలు ఎక్కువయ్యాయని ఒక సీనియర్ నేత ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం తమ వద్దకు వచ్చే నాయకులు తమ గ్రామానికి ఏదైనా పని చేయడానికి నిధులు ఇవ్వమంటే తమ వద్ద ఏమిలేదని, అడిగితే మంత్రిని అడగాలి... లేదంటే ఊరుకుండాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఒకరు తన సన్నిహితుడి వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే ‘రూ. 40 కోట్ల వరకు ఖర్చు చేసి, కష్టపడి గెలిచాను.. గెలిచిన తరువాత ఒక పని చేయలేక పోతున్నాను’ అని తన మిత్రుడి వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

పరిస్థితి ఇలాగే ఉంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడగలేని పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇలా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన కొంత మంది ఎమ్మెల్యేలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి ఇచ్చే రూ. 10 కోట్ల నిధులు స్వేచ్ఛగా ఖర్చు చేసుకునే అవకాశం ఎమ్మెల్యేలకు కల్పించాలని కోరుతున్నారు. అలా చేస్తే ఈ మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో రూ.30 కోట్లకు పైగా నిధులను ఖర్చు చేసే అవకాశం కలుగుతుందని, ఇది తమకు రాజకీయంగా అనుకూల అంశంగా మారుతుందని చెబుతున్నారు.

## అక్షరమా..!

మనిషి తెలివిమీరిన చేష్టలు చేస్తూ... పక్కృతి
మాతకు విఘాతం కలిగిస్తూ...
రకరకాల ఉడుపులతో వేషధారణ చేస్తూ...
మతిమాలిన మితిమీరిన తెలివితేటలతో
సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేస్తూ...
కాయంలో ప్రాణం పోయాక
ఒక్క క్షణం కూడా ఇంట్లో
ఉంచుకోని బంధాలు కోసం అబద్ధాలు,
మోసాలు చేస్తూ...
కళేబరాలతో కల్తీ నూనెలు తయారు చేస్తూ...
రాజ్యం ఏలుతున్న
దుష్ట నికృష్ట రక్కసులను
నామరూపాలు లేకుండా
చేసే అణ్వాయుధమైపో అక్షరమా..!
గుంట నక్కల మాయతెరల వెనుక
కృంగుతున్న...కనులుండీ కబోదులుగా
మారుతున్న ప్రతి మనిషి లోని అజ్ఞాన
తిమిరాలను సంహరణ చేసి వారి జీవితాల్లో
చిరుదీపమై వెలిగేట్లు చేయి అక్షరమా..!

మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.



# మూడో బిడ్డతో శ్రీలీల



హీరోయిన్ శ్రీలీల మరోసారి గొప్ప మనసు చాటుకుంది. మరో పాపను దత్తత తీసుకుంది. టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి శ్రీలీల వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. రీసెంట్ గా కొన్ని నెలలు గ్యాప్ ఇచ్చిన ఈ బ్యూటీ.. పుష్ప 2లో ఐటెం సాంగ్ తర్వాత మళ్లీ జోష్ పెంచేసింది. వరుసగా ఆఫర్లు రావడంతో ఫుల్ బిజీగా మారిపోయింది. ప్రస్తుతం తెలుగుతో పాటు బాలీవుడ్ లో కూడా సినిమా చేస్తోంది. ఇలా ఎంతో బిజీగా ఉండే శ్రీలీలకు భారీ ఫ్యాన్ బేస్ ఉంది. బ్యూటిఫుల్ గా ఉండే శ్రీలీల.. తన మనసు కూడా అంతే బ్యూటిఫుల్ అని ఎప్పటికప్పుడు నిరూపించుకుంటోంది. ఇప్పటికే ఇద్దరు పిల్లలను శ్రీలీల దత్తత తీసుకుంది. ఆమె గతేడాది ఓ ఆశ్రమంకు వెళ్లింది. అక్కడ దివ్యాంగులు అయిన గురు, శోభిత అనే ఇద్దరు అమ్మాయిలను దత్తత తీసుకుంది. ప్రస్తుతం వారి ఆలనా, పాలన అన్నీ శ్రీలీల చూసుకుంటోంది. తాజాగా మూడో పాపను దత్తత తీసుకుంది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టేసింది. ఇందులో పాపకు ముద్దు పెడుతూ దిగిన ఫొటోలను పంచుకుంది. మా ఫ్యామిలీలోకి మరొకరు వచ్చారు. మా హృదయాలను నింపేందుకు ఈ పాప వచ్చింది అంటూ రాసుకొచ్చింది శ్రీలీల. ఈ పోస్టు చూసిన వారంతా ఆమెను అభినందిస్తున్నారు. అనాథ పిల్లలను ఆదరిస్తున్న శ్రీలీలను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రస్తుతం ఆమె మాస్ జాతర, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాల్లో నటిస్తోంది.

# దుస్తులు విప్పి కూర్చోమన్నాడు



బాలీవుడ్ నటి నవీనా బోలే ప్రముఖ దర్శకుడు సాజిద్ ఖాన్‌పై తీవ్రమైన ఆరోపణలు చేశారు. సుమారు 20 ఏళ్ల క్రితం ఒక ప్రాజెక్ట్ చర్చల సందర్భంగా సాజిద్ ఖాన్ తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం హిందీ చిత్ర పరిశ్రమలో చర్చనీయాంశంగా మారాయి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఒక ప్రాజెక్ట్ విషయంలో సాజిద్ ఖాన్ బృందం నుంచి తనకు ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఆయన్ను కలవడానికి వెళ్లినట్లు ఆమె తెలిపారు. అయితే, ఆ సమావేశంలో సాజిద్ ఖాన్ తనను బట్టలు విప్పి కూర్చోమని అడిగారని నవీనా ఆరోపించారు. "ఆయన మాటలు విని ఒక్కసారిగా షాక్ అయ్యాను. ఏం చేయాలో తోచలేదు. భయంతో, నా స్నేహితులు బయట వేచి ఉన్నారని చెప్పి అక్కడి నుంచి వెంటనే ఇంటికి వచ్చేశాను" అని నవీన ఆ ఇంటర్వ్యూలో వివరించారు. ఆ సంఘటన తర్వాత తనకు సాజిద్ ఖాన్ బృందం నుంచి పలుమార్లు ఫోన్ కాల్స్ వచ్చాయని, కానీ తాను స్పందించలేదని నవీన పేర్కొన్నారు. ఆ రోజు జరిగిన ఘటనతో మళ్లీ జీవితంలో సాజిద్ ఖాన్‌ను కలవకూడదని నిశ్చయించుకున్నట్లు ఆమె తెలిపారు. మహిళా నటుల పట్ల సాజిద్ ఖాన్ ప్రవర్తన సరిగా ఉండదనే అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేశారు.

# సమంతని రెచ్చగొడుతున్నారా..?



అక్కినేని మూడో తరం వారసుడు నాగ చైతన్య తొలుత సమంతని ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లు వారు బాగానే ఉన్నా ఊహించని విధంగా విడాకులు తీసుకొని పెద్ద షాక్ ఇచ్చారు. ఇక సమంత నుండి విడిపోయిన తర్వాత శోభిత ధూళిపాళ్లని వివాహం చేసుకున్నాడు చైతూ. పెళ్లైనప్పటి నుండి ఈ జంట సరదాగా షికార్లు కొడుతూ వైవాహిక జీవితాన్ని ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఇక వారి ఎంజాయ్‌మెంట్‌కి సంబంధించిన ఫొటోలని కూడా అడపాదడపా షేర్ చేస్తూనే ఉన్నారు. ఈ పిక్స్‌లో సమంతకి ఇష్టమైన హ్యాష్ డాగ్‌తో పాటు శోభిత కనిపించింది. దీంతో సోషల్ మీడియాలో రచ్చ మొదలైంది. సమంతని టార్చర్ చేయాలనే చైతూ ఈ ఫోటోస్ షేర్ చేశాడని, శోభిత కూడా హ్యాష్‌తో అందుకే ఫొటో దిగిందని కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నిజానికి సమంత ఎంతో ఇష్టపడి ఈ పెట్ డాగ్ తెచ్చుకుంది. చైతూ- సమంత భార్య భర్తలుగా ఉన్న సమయంలో ఈ పెట్ డాగ్‌తో వారిద్దరు సరదాగా గడిపారు. అలానే పలు ఫొటోలు దిగి వాటిని సోషల్ మీడియాలో కూడా షేర్ చేశారు. అయితే ఇప్పుడు సమంత స్థానంలో శోభిత కనిపించడంతో సామ్ అభిమానులు ఏ మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. శోభిత పోజు చాలా అసహ్యంగా ఉందని కొందరు, ఒంటరిగా ఉన్న సమంతను ప్రశాంతంగా ఉండనివ్వకూడదనే ఇలా చేస్తున్నారా అని ఇంకొందరు ఫొటోలకి కామెంట్స్ పెడుతున్నారు.

# ఆ సమయంలో నా మూత్రం నేనే తాగా



తెలుగు, హిందీ, తమిళం ఇలా భాషతో సంబంధం లేకుండా ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి పరేశ్ రావల్ మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. ఈయన్ను చూడగానే మనకు గుర్తొచ్చే చిత్రాల్లో శంకర్ దాదా ఎంబీబీఎస్, క్షణక్షణం, మనీ సినిమాలు ముందుంటాయి. ఈ సినిమాల్లో ఆయన విలక్షణమైన నటనతో అందరిని మెప్పించాడు. ఇక హిందీలోనూ అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నాడు. ప్రస్తుతం భూత్ బంగ్లా అనే హార్రర్ కామిడీ చిత్రంలో నటిస్తున్నాడు పరేశ్ రావల్. ఈ సినిమాలో అక్షయ్ కుమార్, టాబూ కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. అయితే తాజాగా పరేశ్ రావల్ ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించాడు. "ఓ చిత్రం షూటింగ్ సమయంలో కాలికి గాయం అయింది. ముంబైలోని ఓ ప్రేవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. గాయం కారణంగా ఇక నా కెరీర్ ముగిసిపోతుందని భయపడ్డాను. కానీ నటుడు అజయ్ దేవగన్ తండ్రి.. యాక్షన్ డైరెక్టర్ వీరూ దేవన్ నాకు ఓ సలహా ఇచ్చాడు. ఆస్పత్రికి వచ్చిన ఆయన.. త్వరగా గాయం నుంచి కోలుకోవాలంటే ఉదయం నీ మూత్రాన్ని నువ్వే తాగాలని సలహా ఇచ్చాడు. ఫైటర్లు అందరూ ఇదే చేస్తారని, ఇలా చేస్తే ఎటువంటి సమస్య ఉండదన్నాడు. అయితే మద్యం, మటన్ ముట్టొద్దని.. పొగ తాగడం చేయొద్దని తెలిపాడు. అతను చెప్పినట్లుగానే ప్రతి రోజు చేశా. 15 రోజుల్లో గాయం నయమైపోయింది.. ఎక్స్ రే రిపోర్ట్ డాక్టర్లు చూసి ఆశ్చర్యపోయారు. సాధారణంగా ఆ గాయం తగ్గాలంటే రెండు నుంచి రెండున్నర నెలల సమయం పడుతుందని వైద్యులు చెప్పారు" అని పరేశ్ రావల్ వివరించాడు. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330